www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 80 | ఆదివారం | 12, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥






## సంక్రాంతికి సొంత ఊర్లకు బయలుదేరిన ప్రజలు

- హైదరాబాదు నుండి విజయవాడ వైపు భారీగా పెరిగిన వాహనాల సంఖ్య
- శనివారం ఉదయం నుండి సాయంత్రం దాక వాహనాల రద్దీ
- ఆదివారం మరింత పెరిగే అవకాశం...
- చౌటుప్పల్ రోడ్డు దాటాలంటే ప్రయాణికుల ఇక్కట్లు

చౌటుప్పల్, (వార్త వేదిక సూర్య): సంక్రాంతి పండుగ సందర్భంగా శని వారం వాహనాల రద్దీ జాతీయ రహ దారిపైకొనసాగింది. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు వాహనాల రద్దీ కొనసాగింది శనివారం ఆదివారం సెలవులు కావడంతో మిగతా 2లో..

## అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్‌కు సర్వం సిద్ధం

- పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 13 నుంచి 15 వరకు నిర్వహణ
- వివిధ రూపాలలో కనువిందు చేయనున్న కైట్స్, నోరూరించే మిఠాయిలు




హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): అంతర్జాతీయ వేడుకకు హైదరాబాద్ సిద్ద మవుతోంది. సంక్రాంతి పండగ సందర్భంగా జనవరి 13,14,15వ తేది వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో 7వ అంతర్జాతీయ కైట్ & స్వీట్ ఫెస్టివల్‌ను మిగతా 2లో..

## 26 నుంచే కొత్త రేషన్ కార్డులు



ఖమ్మం,జనవరి11(వార్త వేదిక సూర్య): కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. జనవరి 26 నుంచి పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. గడచిన పదేళ్లలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని..అభివృద్ధి జరగాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అని ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ ఎన్నికలు జరిగితే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గత ప్రభుత్వం పీకల వరకు అప్పులు మిగతా 2లో..

## భూభారతితో సమస్యలకు చెక్

- కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



నల్గొండ,జనవరి11(వార్త వేదిక సూర్య): ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో మిగతా 2లో..



## సంక్రాంతికి ఊరెళ్లిన పట్నవాసులు

- జాతీయ రహదారులపై వాహనాల బారులు
- టోల్‌గేట్ల వద్ద గంటలతరబడి క్యూలు
- నగరం నుంచి ప్రత్యామ్నాయా మార్గాల్లో పంపించిన పోలీసులు
- మెట్రో రైళ్లు ఫుల్..బస్టాండ్లు కిటకిట

హైదరాబాద్ జనవరి 11 (వార్త వేదిక సూర్య): సంక్రాంతి పండగ సందర్భంగా నగరవాసులు వాహనాల్లో సొంతూళ్లకు క్యూకట్టడంతో.. దాదాపు అన్ని రూట్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏటా ఇదేతంతు కనిపించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికితోడు విజయవాడ రహదారిలో రిపేర్లు కూడా వాహనదారులకు పరీక్ష పెట్టాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కడంతో ఆయా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. శనివారం నుంచి సెలవులు ప్రారంభం కావడంతో ఇటు విజయవాడ, అటు వరంగ్ల, ఇటు నిజామాబాద్రూట్లలో రద్దీ పెరిగింది. సొంత కార్లలో బయలుదేరిన వారికి ట్రాఫక్ జామ్ చీకాకు తెప్పించింది. టోల్‌గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో టోల్‌గేట్ల వద్ద రద్దీ లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను దారి మళ్లించారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో పండగ రద్దీ నివారణకు చర్యలు తీసుకున్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు మిగతా 2లో..

## సంక్రాంతి ఛార్జీల దోపిడీని సహించం

- ప్రైవేట్ ట్రావెల్స్‌కు మంత్రి పొన్నం హెచ్చరిక

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): సంక్రాంతి పండగ సమయంలో ప్రయాణికులను ఇబ్బంది పెడితే సహించబోమని, బస్సులను సీజ్ చేస్తామని ప్రైవేటు బస్సుల యజమానులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి



పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. అదనపు ఛార్జీల పేరిట ప్రయాణికులను దోపిడీకి గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రెగ్యులర్ ఛార్జీలనే వసూలుచేయాలని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. 'ప్రైవేటు బస్సుల యజమానులు అదనంగా ఛార్జీలు వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలి. ఆర్టీసీ అధికారులు రహదారులపైనే ఉండి తనిఖీలు చేపట్టాలి. సంక్రాంతి పండగ నేపథ్యంలో టీజీఎస్‌ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులునడిపిస్తోంది. అవసరమైతే మరిన్నింటిని నడిపేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధంగా ఉండాలి' అని పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై మిగతా 2లో..



## కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం

- మద్యం కంపెనీలను ఎంపిక చేసేందుకు పారదర్శక విధానం
- కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదు
- బకాయిలు క్రమంగా క్లియర్ చేయాలి
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు ముందుకు వచ్చే కంపెనీలను ఎంపిక చేసేందుకు పారదర్శక విధానం పాటించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే టీజీబీసీఎల్‌కు సరఫరా చేస్తున్న కంపెనీలు కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని చెప్పారు. కొత్త కంపెనీలను అనుమతించే విషయంలో కట్టుదిట్టంగా ఉండాలని అప్రమత్తం చేశారు. కొత్త కంపెనీల నుంచి అప్లికేషన్లకు తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేసి, కనీసం నెల రోజులు నిర్ణీత గడువు ఇవ్వాలని మిగతా 2లో..

## ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

- ఆ దిశగా చర్యలు చేపట్టండి
- భవిష్యత్ అవసరాలకనుగుణంగా డిజైన్లు ఉండాలి
- అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్



రెడ్డి సూచించారు. కొత్త ఉస్మా నియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్‌లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో..



## ప్రభుత్వానికి సింగరేణి కాలరీస్ రూ.88.55 కోట్ల డివిడెండ్

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి కాలరీస్ రూ. 88.55 కోట్ల డివిడెండ్‌ను చెల్లించింది. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ డివిడెండ్ చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకి అందజేశారు. సింగరేణి కాలరీస్ చెల్లింపు మూల ధనం(పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ ) లో 10 శాతాన్ని డివిడెంట్‌గా చెల్లించాలని నిర్ణయించారు. ఈ మొత్తం సుమారు రూ.173 కోట్లు కాగా.. సింగరేణిలో 51 శాతం వాటా కలిగిన రాష్ట్ర ప్రభుత్వానికి ఇందులో నుంచి 88.55 కోట్ల రూపాయలను డివిడెండ్ చెల్లించింది.

సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశ ఇంధన అవసరాలు తీర్చుతూ లాభాలను ఆర్జిస్తూ కార్మికులకు లాభాల మిగతా 2లో..



## బీసీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది

- బీసీలకు మరెవరు సాటిరారు
- కుల గణన సర్వే రాహుల్ గాంధీ చలవ
- వడ్డే ఓబన్న 218వ జయంతోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, జనవరి 11 (వార్త వేదిక సూర్య): తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చిరస్మరణీయుడు. బ్రిటిష్ సామ్రాజ్యానికి వెన్నులో వణుకు పుట్టించిన రేనాటి వీరుడు వడ్డే ఓబన్న. బ్రిటిష్ సామ్రాజ్యంపై బాల్య మిత్రుడు ఉయ్యాల వాడ నరసింహా రెడ్డి తో కలిసి వడ్డే ఓబన్న వీరోచిత పోరాటం చేశారు. తెల్ల దొరలపై పోరాటంలో సైన్యాధిక్షుడిగా ఓబన్న పోషించిన వీరోచిత పోరాటం చరిత్ర పుటల్లో నిలిచిపోతుంది.ఉయ్యాల వాడ నరసింహా రెడ్డి తో ఓబన్న మిత్రత్వం బాల్యం నుంచి మరణం వరకు సాగింది. 39 ఏళ్ల వయసులోనే వీర మరణం పొందిన రేనాటి వీరుడు వడ్డే ఓబన్న. కులాలను పక్కన పెట్టి బీసీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది.బీసీలకు మరెవరు సాటిరారు. కుల గణన సర్వే రాహుల్ గాంధీ చలవ. ప్రధాని మోదీ వెసులు బాటుతో అంబానీ, అదానీ లక్షల కోట్లకు పరిగెడుతున్నారు. తెలంగాణలో కుల సర్వే 95 శాతం పూర్తయింది. కుల సర్వే రిపోర్టు ఆధారంగా బీసీల హక్కులు అడిగేందుకు ఆస్కారం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో బీసీ ల పాత్ర కీలకం. వడ్డేర కులస్తులు కార్పొరేషన్ చైర్మన్ల పదవులతో సరిపెట్టుకోవద్దు ఎమ్మెల్యేలుగా పోటీ చేసే స్థాయికి రావాలి. కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్లను డిమాండ్ చేసేందుకు ఆస్కారం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో 56 వేలకు పైగా ఉద్యగాలు ఇచ్చాం. కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్ట్. పదేళ్ల కేసిఆర్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయింది. పదేళ్ల కేసిఆర్ పాలనలో ఒక్క కార్పొరేషన్ కి సంవత్సరంలో లక్ష రూపాయలు ఇచ్చిన పాపానపోలే. బిఆర్ఎస్ నేతలు బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభివృద్ధి కట్టుబడి ఉంది. భవిష్యత్తు లోనూ వడ్డేర కులానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది.



## సర్వరోగ నివారిణి సబ్ ప్లాన్ చట్టం

- ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు బాధ్యత సంపూర్ణంగా తీసుకుంటా
- నాగార్జునసాగర్‌లో ఏర్పాటుచేసిన ఆదివాసి, గిరిజన ప్రజా ప్రతినిధుల శిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

నాగార్జునసాగర్, జనవరి 11 (వార్త వేదిక సూర్య): ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తూచా తప్పకుండా.. సంపూర్ణంగా అమలు బాధ్యత నేనే తీసుకుంటాను. వెనుకడుగు వేసే ప్రసక్తిలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన నాగార్జునసాగర్‌లో మిగతా 2లో..



- సాగర్ జలాశయంలో పడి ఐదుగురు యువకులు మృతి
- సరదాగా వచ్చి డ్యామ్‌లో మునిగి మృతి
- విషయం తెలిసి.. తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు



## సిద్దిపేట జిల్లాలో కొండపోచమ్మ సాగర్ వద్ద ఘోర విషాదం

సిద్దిపేట,జనవరి11(వార్త వేదిక సూర్య): సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మార్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండ పోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారంతా స్నేహితులు కావడంతో సంక్రాంతి పండుగకు సెలవులు వచ్చేయడంతో ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేయాలని భావించారు. మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు
# సులభతర వాణిజ్య విధానం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఆదేశించారు.ఆ కంపెనీలు తమ బ్రాండ్ల పేర్లతో దరఖాస్తు చేసుకోవాలని, ఆ కంపెనీల నాణ్యత ప్రమాణాలు, సరఫరా సామర్థ్యం పరిశీలించి పారదర్శకంగా ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, ఎక్సైజ్ కమీషనర్ హరికిరణ్ పాల్గొన్నారు. ఇటీవల యునైటెడ్ బేవరేజస్ కంపెనీ బీర్ల రేట్లను 33.1 శాతం పెంచాలని ఒత్తిడి చేసిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. కంపెనీల ఒత్తిడి కి తలొగ్గేది లేదని, పొరుగున ఉన్న ఏపీ, మహారాష్ట్ర తో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న బీర్ల ధరల ను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణయ కమిటీ (ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ) నివేదిక ఆధారంగా ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.
గత ఏడాదిగా ఎక్సైజ్ శాఖ కు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు క్రమంగా క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ అధికారుల ను ఆదేశించారు.

## ఈ నెలాఖరులోగా ఉస్మానియా
# ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు సీఎం. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు.
అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచిం చారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వానికి సింగరేణి కాలరీస్
# రూ.88.55 కోట్ల డివిడెండ్

(మొదటి పేజీ తరువాయి)

వాటా చెల్లించడమే కాకుండా ఏటా రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్‌లు చెల్లించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తా నియా తదితరులు పాల్గొన్నారు.

# 26 నుంచే కొత్త రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టిపోయినప్పటికీ జనవరి 26న రైతు భరోసా కూడా ఎకరాకు 15 వేలు ఇవ్వబోతున్నామని అన్నారు పొంగులేటి. భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు విడుతలుగా 12 వేలు కూడా ఆరోజే ఇవ్వాబోతున్నామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నియమాలు పాటించకుండా కొండలకు,గుట్టలకు రైతుబంధు ఇచ్చారని అన్నారు. కడుబీదవారికి మొదటి ప్రాధాన్యత గా ఇల్లు ఇవ్వాలని నిర్ణయించామని పొంగులేటి అన్నారు.

# భూభారతితో సమస్యలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అథారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్‌లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# సంక్రాంతి ఛార్జీల దోపిడీని సహించం

(మొదటి పేజీ తరువాయి)

కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. 'పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించినా, సరకు రవాణా చేసినా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై చర్యలు తప్పవు. ఈ విషయమై వారం రోజుల పాటు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాం. ప్రైవేటు బస్సులపై ఇప్పటికే 150 కేసులు నమోదు చేశాం' అని వివరించారు.



మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# సర్వరోగ నివారిణి సబ్ ప్లాన్ చట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటుచేసిన ఆదివాసీలు, గిరిజనుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడారు.
ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కి సంబంధించి తాను చీఫ్ విప్‌గా ఉన్న సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సమావేశపరిచి అధిష్టానానికి ఒక నివేదిక ఇచ్చి తూచా తప్పకుండా అమలు చేయాలని కోరాం. ఆ తర్వాత తాను డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న సమయంలోనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఆమోదం పొందిందని తెలిపారు. ఈ చట్టాన్ని మొదలుపెట్టిన వ్యక్తిగా, బిల్లును ఆమోదింప చేసిన వ్యక్తిగా నాకు సంపూర్ణ అవగాహన ఉంది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా పార్టీ నాకు అవకాశం ఇచ్చింది, అమలు చేసే బాధ్యత తనపై సంపూర్ణంగా ఉందని తెలిపారు. సబ్ ప్లాన్ చట్టం సర్వరోగ నివారిణిగా అభివర్ణించారు. అన్ని శాఖల సెక్రటరీలను సమావేశపరచి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ప్రకారం నిధుల కేటాయింపు జరుగు తుందా? లేదా? అని నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించాను. ఇప్పటికే రోడ్లు ,భవనాలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు నివేదిక సమర్పించారని, మిగిలిన వారితో నివేదికలు తెప్పించి త్వరలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కింద 10 శాతం నిధులు ఇచ్చే బాధ్యత ప్రభు త్వానిదే... రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉండటం తోనే సబ్ ప్లాన్ చట్టం అమలు చేయగలుగుతు న్నామని ప్రజల్లో గట్టిగా ప్రచారం చేయాలని ఆదివాసీ ప్రజాప్రతినిధులను డిప్యూటీ సీఎం కోరారు.
ఐటీడీఏలను పునర్జీవింప చేస్తాం, వాటికి కావా ల్సిన బడ్జెట్ కేటాయించి నిరుద్యోగులకు శిక్షణ కల్పించి స్వయం ఉపాధిని కల్పిస్తాం అన్నారు. ఈ దేశ సంపద, వనరులు ఇక్కడి ప్రజలకే ధామశా ప్రకారం అందాలి తప్ప కార్పోరేట్ శక్తులకు కాదు అన్నారు. రాష్ట్రంలో పీసా చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని 100% సంపూర్ణంగా అమలు చేస్తాం అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు తాను చేపట్టిన పాదయాత్రలో ఇందిరమ్మ ప్రభుత్వం వస్తుందని ఇల్లు లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు చెప్పాను. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో హక్కులు కాదు మాట్లాడే స్వేచ్ఛను కోల్పోయాం అని రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చారు అని అన్నారు.
ఐదు లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మి స్తున్నాం.. ఎస్సీ ఎస్టీలకు అదనంగా ఒక లక్ష రూపా యలు జత చేసి ఆరు లక్షల వ్యయంతో ఇల్లు నిర్మించనున్నాము. ఈ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12, 000 చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అందించబోతున్నాము. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇవ్వబోతున్నాం. ఈ పథకాలన్నిటిని కాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంగా ఊరురా విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత చేపట్టాలన్నారు.
ఆదివాసీలు భూమిని తల్లిగా, నదులను రక్తం మాంసాలుగా భావిస్తారు, వాటి నుంచి వారిని దూరం చేస్తే ప్రాణం లేని శవాలతో సమానం. ఆదివాసీలపై ప్రేమ లేని వారు వాటి నుంచి వారిని దూరం చేసే ప్రయత్నం వేగంగా చేస్తున్నారని ఆరోపించారు. దేశ స్వతంత్రం కోసం రాంజీ గోండు, కొమురం భీం, బిర్సా ముండా పెద్ద ఎత్తున పోరాటం చేశారని, దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు సైతం ఇచ్చేందుకు వెనుకాడని ధీరోదాతులు ఆదివాసీలు, గిరిజనులు అన్నారు.
హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అన్నారు. పిసా, అటవీ హక్కులు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, ఆర్ ఓ ఆర్, ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చట్టాలు ఇందుకు నిదర్శనం అన్నారు.
అటవీ హక్కుల చట్టం ద్వారా వచ్చిన భూముల్లో విద్యుత్ సౌకర్యం పొందే దుకు లైన్లో వేసే క్రమంలో అటవీ శాఖ నుంచి ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో ఆ భూముల్లో సోలార్ పవర్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి, మోటార్ల ద్వారా ఆయా భూములు సాగులోకి తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు .సౌర శక్తి ఉత్పత్తికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వమే చేస్తుందని తెలిపారు.

# అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిం చేందుకు పర్యాటక, సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేస్తుంది. ఈ సందర్భంగా బేగంపేట్ హరిత ప్లాజాలో పర్యాటక, సాంస్కృతిక శాఖ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంట ర్నేషన్ కైట్, స్వీట్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు స్వీట్ స్టాల్స్‌ను మంత్రి సందర్శించి, వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలు తమ ఇంట్లోనే తయారు చేసిన సాంప్రదాయ మిఠాయిల రుచి చూశారు.
ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచేలా అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహిస్తామని అన్నారు. హైదరాబాద్ ఓ మినీ ఇండియా అని, దేశంలోని అన్ని రాష్ట్రాలు, ప్రాంతాలే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా కాస్మోపాలిటన్ సిటీలో స్థిరపడ్డారని వెల్లడించారు.
3రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో 16 దేశాల నుంచి 47 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్, 14 రాష్ట్రాల నుంచి 60 దేశవాళీ కైట్ క్లబ్ సభ్యులు, పాల్గొని పలు డిజైన్లలో రూపొందించిన పతంగులను ఎగుర వేస్తారని తెలిపారు. వీటితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్వీట్లను, తెలంగాణ పిండి వంటలను స్టాళ్లలో అందు బాటులో ఉంచుతారని పేర్కొన్నారు.
తెలంగాణలోని చారిత్రక ప్రదేశాలు, వారసత్వ కట్ట డాలు, ప్రాచీన దేవాలయాలను సందర్శించాలని కోరారు. తెలంగాణ టూరిజం శాఖ అందుకు తోడ్పాటును అంది స్తుందన్నారు.




పర్యాటక ప్రదేశాలను సందర్శించడం వల్ల ఆ ప్రాంత చరిత్ర సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసు కోవడం పాటు స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు.వీక్షకులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. రాబోయే రోజుల్లో కైట్ స్వీట్ ఫెస్టివల్‌ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తామని పేర్కొన్నారు.
పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ మాట్లాడుతూ... భారతదేశంలోనే కాదు, ప్రపంచంలో కూడా ఇలాంటి ఫెస్టివల్ ఎక్కడ నిర్వహించరని, అదే తెలంగాణ ప్రత్యేకతని అన్నారు.
కైట్ ఫెస్టివల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. ఈ సంవత్సరం కైట్ ఫెస్టివల్ కు మూడు రోజుల్లో 15 లక్షల మంది దాకా వస్తారని అంచనా ఉంది. ప్రదర్శన తిలకించటానికివచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జీహెచ్ఎంసీ, పోలీసు, ఇతర శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ సంచాలకులు జెండగే హనుమంతు కొండిబా, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, కైట్ ఫెస్టివల్ కన్సల్టెంట్ పవన్. డి. సోలంకి, క్లిక్ కన్వీనర్ లిబి బెంజిమన్, దేశీయ, అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్లిన పట్నవాసులు

(మొదటి పేజీ తరువాయి)

స్వగ్రామాలకు బయలుదేరారు. వరుస సెలవులు ఉండటంతో సొంతూళ్లకు తరలివెళ్లారు. మరోవైపు పండగకు వెళ్లే వారితో మెట్రో రైళ్లలో రద్దీ నెలకొంది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎల్బీనగర్, మియాపూర్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారు. మియాపూర్, రాయదుర్గం, జేఎన్టీయూ, అమీర్‌పేట్, ఎంజీబీఎస్, పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, ఉప్పల్ తదితర స్టేషన్ల వద్ద రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవులు వచ్చాయంటే చాలు సొంతూళ్లకు పయనమవుతారు. ఈ క్రమంలో.. హైదరాబాద్-విజయవాడ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి పల్లెలకు వాహనాలు బారులు తీరాయి. ప్రతీసారి ఉన్నట్లే భారీ వాహనాల రద్దీతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. సంక్రాంతి సందర్భంగా సొంత ఊర్లకు పయనమైన వాహనాలతో టోల్ ప్లాజాల దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతోంది. గత రాత్రి నుంచి ఇప్పటివరకు కూడా టోల్ గేట్స్ దగ్గర వాహనాల తాకిడి భారీగా ఉంది. జగ్గయ్యపేట దగ్గర చిలకల్లు, నందిగామ దగ్గర కీసర, గన్నవరం దగ్గర పొట్టిపాడు చెక్ పోస్టుల దగ్గర వాహనాల రద్దీ నెలకొంది. దీంతో సాధారణ రోజుల కంటే ఎక్కువ గేట్లను అందుబాటులో తెచ్చి వాహనాలను అనుమతి పంపిస్తున్నారు. రోజుకి సాధారణ రోజుల్లో 15 వేల వాహనాలు టోల్ గేట్ల నుంచి బయటకు వెళు ండగా.. ఇప్పుడు పండగ సీజన్ కావటంతో వాటి సంఖ్య 40,000 వరకు ఉంటుందని టోల్ గేట్ సిబ్బంది చెబుతున్నారు. వివిధ మార్గాల నుంచి వస్తున్న వాహనాలతో విజయవాడ నగరంలో ఫుల్ ట్రాఫిక్ జామ్ అవుతుంది.. ఇతర ప్రాంతాల నుంచి విజయవాడ వైపుకు వస్తున్న వాహనాలతో నగరంలోని ప్రధాన రహదారులు కిక్కిరిసి పోతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. వారధి వైపు నుంచి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల వాహనాలు నగరంలోకి వస్తున్నాయి. అదే విధంగా హైదరాబాద్ హైవే నుంచి నగరంలోకి వచ్చి ఉభయ గోదావరి, విశాఖ వైపుకు భారీగా వాహనాలు తరలి వెళ్తున్నాయి. దీంతో వేల సంఖ్యలో వాహనాలు నగరం లోకి రావటంతో ట్రాఫిక్‌తో రోడ్లు నిండిపోయాయి. ప్రయాణికులతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం రద్దీ పెరిగింది. అబ్దులాపూర్‌మెట్ ఓఆర్ఆర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి కొత్తగూడెం వరకు వాహనాలు నెమ్మదిగా కదిలాన్నాయి. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. సిబ్బంది 10 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ వైపు వెళ్తున్న వారిని పంపిస్తున్నారు. హైదరాబాద్ వైపు వచ్చే వారిని 6 గేట్ల ద్వారా పంపిస్తున్నారు. చౌటుప్పల్ కూడలిలో అండర్‌పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆదివారం కూడా రద్దీ మరింత పెరుగుతుందనే అంచనాలున్నాయి. రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సూచిస్తున్నారు. మరోవైపు ప్రయాణికులతో ఎంజీబీస్, జేబీఎస్, దిల్‌సుఖ్ నగర్ బస్టాండ్లు, ఎల్బీ నగర్ కూడలి రద్దీగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలోని కీసర టోల్‌ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలతో నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వంతెన నిర్మాణం, అనుబంధ సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా రద్దీ పెరిగింది.

# సిద్దిపేట జిల్లాలో కొండపోచమ్మ సాగర్ వద్ద ఘోర విషాదం

(మొదటి పేజీ తరువాయి)

అందుకు వారు సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌కు బయలుదేరారు. అక్కడా బాగా ఎంజాయ్ చేసేందుకు ఏడుగురు యువకులు తమ తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరారు. కానీ అదే వారికి చివరి చూపు అవుతుందని తల్లిదండ్రులు భావించలేదు. సరదాగా గడపడానికి వెళ్లిన వారి వెనకే మృత్యువు ఉందని గ్రహించలేకపోయారు.
అనుకున్న విధంగా డ్యాం దగ్గరు చేరుకున్న ఆ ఏడుగురు యువకులు.. ఈత కొట్టాలని భావించారు. అంతా కలిసి డ్యాంలోకి దిగారు.. ఇంతలో ఏం జరిగిందో తెలియదు ఒకరి ఒకరి తర్వాత డ్యాంలో పడి గల్లంతయ్యారు.
వీరు మునిగిపోతున్నట్లు గుర్తించిన గత ఈతగాళ్లు వెంటనే రంగంలోకి దిగారు. కానీ అప్పటికే జరగాల్సి నష్టం జరిగిపోయింది. ముందుగా యువకులు గల్లంతయ్యారన్న విషయం తెలిసిన వెంటనే వారి కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం ఏడుగురు యువకుడు డ్యాంలో పడిపోగా.. వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మిగిలిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు గజ ఈతగాళ్లు. వీరి మృతి విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయంతెలిసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సరదాగా వెళ్లిన తమ బిడ్డలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రుల శోకం వర్ణనాతీతం. యువకుల మృతి వార్త తెలిసి ముషీరాబాద్‌లోనూ విషాదఛాయలు అలముకున్నాయి.

## సంక్రాంతికి సొంత ఊర్లకు
# బయలుదేరిన ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)

శనివారం తమ సొంత గ్రామాలకు ప్రజలు తమ సొంత వాహనాలలో వెళ్లడంతో జాతీయ రహదారిపై వాహనాల రద్దీ బాగా పెరిగింది. ప్రజలకు తమ సొంత గ్రామాలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలీసులు జాతీయ రహదారిపై ట్రాఫిక్ ను క్రమ బద్ధించేందుకు చర్యలు తీసుకున్నారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు, వాహనాలను ఎప్పటికప్పుడు లైన్ క్లియర్ చేస్తూ విధులు నిర్వహించారు. సుమారు 100 నుండి 120 మంది పోలీసులు క్లియర్ చేసేందుకు రహదారి వెంబడి ఉండి వాహనాలను ఎప్పటికప్పుడు పంపించారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా యాదాద్రి భువనగిరి డిసిపి పర్యవేక్షించి ప్రయాణికులకు వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా పోలీసులను ఏర్పాటు చేసి వాహనాలను సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. కొంతమంది వారాదారులు ఈ ట్రాఫిక్ లో ఇబ్బందులు ఇబ్బంది పడాల్సి ఉంటుందని పోచంపల్లి మీదుగా చిన్న కొండూరు నుండి రామన్నపేట, చిట్యాల మీదుగా వెళ్లారు. సంక్రాంతి పండుగకు ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం హైదరాబాదు నుండి జాతీయ రహదారిపై నిరంతరం సిపి ఆధ్వర్యంలో పోలీసులు శ్రమించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నారు. పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్ళిపోతున్నాయి. పోలీసులు నిరంతరం శ్రమించడంతో పలువురు ప్రయాణికులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చౌటుప్పల్ లో ప్రజలు, వాహనదారులు రోడ్డు దాటాలంటే శనివారం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం రాత్రి కూడా పోలీసులు చౌటుప్పల్ లో శ్రమించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. పంతంగి టోల్గేట్ వద్ద పాదాధారులు ఇబ్బందులు ఎదుర్కోకుండా టోల్గేట్ నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు వాహనాలు నిలవకుండా సిబ్బందిని ఎక్కువ పెట్టి వాహనాలను ఎప్పటికప్పుడు పంపించారు. టోల్ ప్లాజా వద్ద పోలీసులు కూడా శ్రమించి వాహనాలను ఎప్పటికప్పుడు పంపించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆదివారం కూడా మరింత రద్దీ పెరిగే అవకాశం ఉంది.

## యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ
# కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడి

### కెసిఆర్,కేటీఆర్ చిత్రపటాలు, కంప్యూటర్స్, ఫర్నిచర్ ధ్వంసం
### మాజీ ఎమ్మెల్యే పైళ్ళ, జిల్లా పార్టీ అధ్యక్షులు ప్రెస్‌మీట్ నుండి వెళ్లిన వెంటనే దాడి

యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ అనుబంధ సంస్థలైన యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు పోలీసుల ముందే దాడి చేసి చెలరేగి రణ రంగాన్ని సృష్టించారు. ఈ దాడిలో కార్యాలయంలోని ఫర్నిచర్ కంప్యూటర్స్, టీవీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటాలు ధ్వంసం కాగా కిటికీ







అద్దాలు పగిలిపోయాయి. దాదాపు 20 మంది కాంగ్రెస్ శ్రేణులు కార్యాలయంలో చొరబడి కెసిఆర్, కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కుర్చీలు ఇరగ కొడుతూ బీభత్సం సృష్టించారు. ఈ దాడికి ముందు మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించడంతోపాటు రేవంత్ రెడ్డిని రండ ముఖ్యమంత్రి అని తీవ్రమైన పదజాలంతో విమర్శించిన కారణంగా కోపోద్రిక్తులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. దాడి జరిగే కొద్ది సమయం ముందే మాజీ ఎమ్మెల్యే, పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యాలయం నుండి వెళ్లిపోయారు. దాడికి పాల్పడ్డ వారు వచ్చే ముందు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కార్యాలయంలో ఉండి ఉంటే దాడులు, ప్రతి దాడులు జరిగే అవకాశాలు ఉండేవి. కాంగ్రెస్ శ్రేణులు దాడులు జరుపుతారని ముందే తెలిసిన పోలీసులు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వెళ్లి కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసే అవకాశం ఉంది వెళ్లిపోండి అని సమాచారం ఇచ్చారు. అప్పటికే ఆ పార్టీ కార్యకర్తలు వెళ్లిపోయిన మాజీ రైతు వేదిక జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ అక్కడే ఉండి కాంగ్రెస్ శ్రేణులను దాడి చేయొద్దని అడ్డుకున్నారు. ఎట్టకేలకు అక్కడున్న పోలీసులు దాడి అనంతరం వారందరినీ పోలీస్ వాహనాల్లో స్టేషన్ తరలించారు.
ఈ సంఘటన జరిగిన వెంటనే ఏసిపి రాహుల్ రెడ్డి, సీఐ సురేష్ కుమార్ అక్కడికి చేరుకొని పూర్వాపరాలను టిఆర్ఎస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. దాడి జరిగిన విషయం తెలిసిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కార్యాలయం చేరుకొని పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే కాంగ్రెస్ గుండాలు తమ పార్టీ కార్యాలయంపై దాడి చేశారని పోలీస్ అధికారులను నిలదీశారు.
విచారణ జరిపి దాడికి పాల్పడ్డ వారందరిపై కేసులు నమోదు చేస్తామని ఏసిపి హామీ ఇచ్చారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలి.. కానీ వారి గోసలు కాదు

**- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు.**

గండిపేట్(వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ లో మునిసిపల్ అధికారులు బుల్డోజర్లతో చిరు వ్యాపారుల షాపులు ధ్వంసం.





బాధితులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజు.

చిరు వ్యాపారులు వీధిన పడడంతో స్పందించి హుటా హుటిన బాధితులతో కలిసి ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రావుల కోళ్ల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలి గాని వారి గోసలు కాదని మండిపడ్డారు పేదల షాపులను బుల్డోజర్లతో కూల్చివేయటము ఏమిటని ప్రశ్నించారు తాము చిరు వ్యాపారులకు అండగా ఉంటామని తెలియజేశారు. చిరు వ్యాపారులు నాగరాజుతో తమ బాధను గోడును వెల్లబోసుకున్నారు



కూల్చివేతలతో తమకు జరుగుతున్న నష్టం గురించి కంటతడి పెట్టారు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలకు పాల్పడుతున్నారని తమకు జరిగిన నష్టానికి బాధ్యులు ఎవరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఏదో చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్న తమకు తమను ఈ విధంగా నడిరోడ్డు పైన పడేయడం ఏంటని చిరు వ్యాపారులు కంటతడి పెట్టారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పద్మశాలి సంఘం నాయకులు

తొర్రూర్ డివిజన్, వార్తా వేదిక సూర్య, జనవరి 11
తొర్రూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనముల రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల చిత్రపటాలకు పాలాభి షేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్, మండల అధ్యక్షుడు వంగ అమరేందర్ లు మాట్లా డుతూ చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అభయహస్తం పథకం అమోదించి 2024-25సంవత్సరం నకు 168 కోట్లు నిధులు విడుదల చేయడం హర్షణీయం అన్నారు.





తెలంగాణ అభయహస్తం పథకంలోని అను బంధ పథకాలు తెలంగాణ నేతన్న పథకం గతంలో మాదిరిగానే కానీ 3సంవత్సరం నుండి 2సంవత్సరంలుగా కుదించడం జరిగిందని తెలిపారు.

తెలంగాణ నేతన్న భద్రత ఈ పథకంలో 18సంవత్సరంల నుండి వయసు నిమిత్తం లేకుండా 5లక్షలు వరకు బీమా చెల్లింపు తెలంగాణ నేతన్న భరోసా ఈ పథకం లో చేనేత కార్మికుని కి సంవత్సరం నకు 18000 రూపాయలు, అనుబంధ కార్మికునికి 6000 రూపాయలు వారి యొక్క ఖాతాల హలో జమ చెయ్యడం జరుగుతుందన్నారు.

అంతే కాకుండా త్వరలోనే చేనేత సహకార సంఘాల బ్యాంకు క్యాష్ క్రెడిట్ అప్పు, బ్యాంకు ల లో వ్యక్తి గత రుణాలు మాఫీ చెయ్యడం అవుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో సంఘం నాయకులు పెండం ప్రేమ్ కుమార్, చందరాజు, జిగిజర్ల శ్రీనివాస్, బుధరపు చంద్రమౌళి, తాటి రాజు, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల డబ్బాలు తొలగించి వారి పొట్ట కొడుతున్న కార్పొరేషన్ అధికారులు



**- నల్లగొప్పుల హరీష్‌గౌడ్**

గండిపేట్(వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పొట్టకూటి కోసం జీవనం సాగిస్తున్న నిరుపేదల డబ్బాలు తొలగించడం బాధాకరమని నల్లగొప్పుల హరీష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ హైదర్షాకోట్‌లోని ఎర్రకుంటకు వెళ్లే రహదారిపై చిరు వ్యాపారులపై అధికారులు తమ ప్రతాపాన్ని చూపిస్తు ధ్వంసం చేయడం సరైంది కాదన్నారు. కనీసం వారి సామాగ్రిని ఖాళీ చేసుకునే వెసులుబాటు సమయం ఇవ్వలేదన్నారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో లక్షల విలువ చేసే సమాన్లు నాశనం చేసి వారి పొట్ట మీద కొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. వారికి కనీసం ముందుగా నోటీసులు ఇచ్చి ఖాళీ చేయడానికి కొంత సమయం ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. కోట్ల రూపాయలు దండుకునే బడాబాబులకు వత్తాసు పలుకుతూ పొట్టకూటి కోసం చిరు వ్యాపారాలు చేసుకునే వారిని ఈ విధంగా భయభ్రాంతులకు గురి చేస్తూ నిర్దాక్షిణ్యంగా వారి వ్యాపారాల మీద వారి జీవితాల మీద దెబ్బ కొట్టడం సమంజసం కాదన్నారు. అధికారులు అక్రమ నిర్మాణాలు, కబ్జాలు జరుగుతున్నాయని వాటిని పట్టించుకోవాలన్నారు. ఇలా నిరుపేదలపై దౌర్జన్యం చేయడం కాదు దమ్ముంటే అక్రమార్కులపై మీ ప్రతాపాన్ని చూపాలన్నారు.





# ఘనంగా ప్రారంభమైన చిలుకూరు సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు మల్లికార్జున స్వామి కళ్యాణం ,ఎల్లమ్మ కళ్యాణం, శివసత్తులతో అగ్ని గుండాలు, బోనాలు సమర్పించుట.**

మొయినాబాద్ జనవరి 11 (వార్త వేదిక సూర్య):
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామ సమీపంలో గల భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గంగ తిప్పతో ప్రారంభమైన సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు. అన్న వితరణ దాత,చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి, ప్రియ శిష్యుడు పవన్ కుమార్ , దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్ , ఉపాధ్యక్షుడు సుభాష్ గౌడ్ , ఆలయ కమిటీ కార్యదర్శి గుణాల గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆంధ్రా, మండల కురుమ సంఘం అధ్యక్షుడు దర్గా నరేందర్, గౌర నరసింహ, వెంకటరెడ్డి, దర్గా ప్రభు, ఇసంపల్లి కృష్ణ, విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ మండల అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, సంగేరి పోచయ్య గారి మల్లేష్, సిద్ధాంతి అభిలాష్ గౌడ్, రాజేందర్, గుణాల మాధవరెడ్డి, సిద్ధాంతి సురేష్ గౌడ్ ఒగ్గు పూజారి బీర్ల గణేష్ వారి బృందం

# బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలను, దౌర్జన్యాలను ఎదిరించిన స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న : జాజుల లింగం గౌడ్

సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య జనవరి 11: స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు.



ఆయన చరిత్ర చిరస్మరణీయమన్నారు. వడ్డే ఓబన్న విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ తదితరులున్నారు.





# శాంటినోస్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

సికింద్రాబాద్ (వార్త వేదిక సూర్య): మీర్పేట్ శాంటినోస్ గ్లోబల్ స్కూల్ లోని ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లలందరూ మంచిగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం అక్కడ ఉన్న చిన్న పిల్లలకు డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్త రత్న కుమారి, మర్థ లకృతి, మర్త రిశ్విత్, స్థానిక ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు ఉన్నారు.

# ఆదాసు గోవర్ధన్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న రామావత్ రమేష్ నాయక్

దేవరకొండ జనవరి 11 (వార్తా వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గంలోని గుడిపల్లి మండల పరిధిలోని చిలకమరి గ్రామానికి చెందిన ఆదాసు గోవర్ధన్ గత కొన్ని రోజుల క్రితం మరణించగా శనివారం నాడు వారి చిలకమ్రి గ్రామంలో దశదినకర్మ సందర్భంగా ఆదాసు గోవర్ధన్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు



గ్యార యాదగిరి, జగ్రు నాయక్, కోర్ర కోటేష్ నాయక్, రవి నాయక్, మురళీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు







# చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

గండిపేట్(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆదర్శ కాలనీ చేనేత సహకార సంఘం(కార్వన్ శాఖ) అధ్యక్షులు పున్న కష్ణ హర్షం వ్యక్తం చేశారు. శనివారం సంఘం ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత అభయహస్తం పథకాన్ని తీసుకోచ్చిందన్నారు. ఈ పథకం కింద నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం రూ.168 కోట్లు కేటాయించిందన్నారు. రేవంత్‌రెడ్డి తీసుకున్న చొరవ వల్ల ఎంతో మంది నేత కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. చేనేత కార్మికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మూడు పథకాలను అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చేనేత కార్మికులు ప్రత్యేకంగా ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణికొండలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

**ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసిన యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి**

గండిపేట్(వార్త వేదిక సూర్య): మణికొండ మున్సిపాలిటీ పరిధిలో సంక్రాంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. భారత రాష్ట్ర సమితి మణికొండ మహిళా అ్యధ్యక్షురాలు రూపారెడ్డి ఆధ్వర్యంలో సమనళినీ, అంశుల సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి యువ







నాయకుడు కార్తీక్‌రెడ్డి ముఖ్య అతిధిగా హజరైయ్యారు. గెలుపొందిన విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతలను ప్రధానం చేశారు. న్యాయనిర్ధేత రిటైర్డ్ ప్రొఫెసర్ సుధామాధవి వ్యవహరించారు. మొదటి బహుమతి రమ్య 5 వేలు, రెండవ బహుమతి లతా 3 వేలు, మూడవ బహుమతి సంధ్యా 2 వేలు, కంసోలేషన్ ప్రైజెఉస్ విజయ, వనజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీకి కట్టుబడిగా పని చేయాలి

**- జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్**

సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య జనవరి 11:
భారతీయ జనతా పార్టీకి (బీజేపీ) కట్టుబడిగా పని చేయాలని సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అన్నారు. అనంతరం ఆయనా కార్యాలయంలో మోండా మార్కెట్ డివిజన్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జితూ గుప్తా, ప్రశాంత్ జైన్ ను



ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మరి ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తదితరులున్నారు

# రంగోలి కాంపిటీషన్స్‌లో పాల్గొన్న కార్పొరేటర్

సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య జనవరి 11:
సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని అఫ్జల్‌గంజ్ లోని గంగపుత్ర సంఘం



అద్వరయంలో రంగోలి కాంపిటీషన్స్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భగవతి తదితరులున్నారు.

# మారని బడుగు బలహీనవర్గాల ప్రజల బ్రతుకులు



**డబుల్ బెడ్రూం ఇండ్లు దరి చేరేనా.**

**కోటి ఆశలతో ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేద ప్రజలు**

**అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు అందేనా**

**శిథిల వ్యవస్థలో చేరుకున్న డబల్ బెడ్ రూమ్ బేస్మెంట్లు**

**రేవంత్ రెడ్డి సర్కారు ఫలాలు అందేనా**

**సంస్థాన్ నారాయణపురం వార్త వేదిక సూర్యన్యూస్, జనవరి 11:** గూడు కోసం గుడిస కోసం ఎన్నో సంవత్సరాల నుండి నిలువ నీడ లేకుండా జీవిస్తున్న ప్రజలం. గూడు గుడిసా లేక సొంత ఇల్లు జాగ లేక నిర్మించుకోలేని ఆబాగ్యులం.గత ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులపై పథకాలతో చిన్న ఆశలు చూపు చూపి వారి బ్రతుకులకు వెలుగులు చూపుతాము అని ఇంటి జాగలు ఇండ్ల నిర్మాణం లోన్స్ ఇస్తాము అని చెప్పి వాగ్దానాలు ఇచ్చి ఎన్నికల ప్రచారాలల్లో తన దైన శైలిలో బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం వాగ్దానాలు చేసి నేటికీ రాజకీయ నాయకులు పేద ప్రజలను కరివేపాకు లాగ వాడుకొని వారి యొక్క జీవితాలను విచ్ఛీలనం చేస్తున్న గత ప్రభుత్వాలు.మండల కేంద్రములోని డబల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం కోసం కేసీఆర్ ప్రభుత్వం పేదల కోసం ఇండ్లను నిర్మాణం చేపడుతం అని హంగు ఆర్భాటం తో ఫలకనామ వద్ద శిల ఫలకాలు వేసి నేటికీ పది సంత్సరాలు గడిసి పోయిన పేదల కోసం నిర్మించే అటువంటి ఇండ్ల స్థలాలను ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం అయిన పేద ప్రజలకు న్యాయం చేకూర్చలేదు.మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు అయింటువంటి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే అర్హులైన పేద ప్రజల అందరికీ రేషన్ కార్డు,ఇండ్లు,ఇండ్ల స్థలాలు,ఇంటి నిర్మాణం ప్రభుత్వం ప్రకటించేలా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేకమైన చర్యలు తీసుకోనీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అన్నింటినీ నెరవేర్చి మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రదాతగా నిలువాలని నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా నారాయణపురం ప్రజలు కోరుతూ అల్లందేవిచెర్వు నుండి అనునిత్యం గొల్లగూడం మీదగ వెల్లె వాహాన దారులు, బీటి రోడ్డు లేక వర్షాల ప్రభావంతో అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.మండలం లో నీ ఏకైక గ్రామం అని తెలుపగా దీనిని తక్షణమే నిర్మాణం చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# జాతీయ యువజన దినోత్సవం జయప్రదం చేయండి

**రాపర్తి వెంకటేష్ గౌడ్**

**జి .ఎ.చ్ఎం. సి స్టాండింగ్ కౌన్సిల్ హైకోర్టు నెంబర్**



**సంస్థాన్ నారాయణపూరం, (వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతోత్సవాల్లో భాగంగా వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. యువతా మేలుకో దేశాన్ని ఏలుకో. అనే నినాదంతో మండల కేంద్రంలో వివేకానంద యువ కేంద్ర 35 సంవత్సరాల క్రితం పురుడుపోసుకుంది. వివేకానందుడి ఆశయ సాధనలో భాగంగా గ్రామానికి చెందిన నాటి యువ కేంద్ర సభ్యులు యువతరాన్ని ఏకం చేయడం కోసం వివిధ క్రీడా పోటీలను విజయ వంతంగా నిర్వహించారు. యువతలో ఐకమత్యం తెచ్చారు. మందలో ఒకడిగా ఉండకు వంద లో ఒక్కడిగా ఉండు. అనే స్ఫూర్తి దాయకమైన మాటలను నిజం చేస్తూ నేడు వారిలో కొందరు సభ్యులు వివిధ రంగాల్లో ప్రముఖంగా ఉన్నారు.నేటి యువతరానికి వారు స్ఫూర్తి దాయకం. ఎందరో మహానుభావులు తన మాటలతో మార్గదర్శనం చేసిన వివేకానందుడి జయంతిని 1984 లో అప్పటి భారత ప్రభుత్వం జనవరి 12 జాతీయ యువజన దినోత్సవం నిర్వహించుకోవాలని ప్రకటించింది. సనాతన భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను విశ్వ మానవాళికి వినిపించిన యోధుడు,దీరుడు ఐన స్వామి వివేకానంద జయంతిని రేపు అనగా ఆదివారం జనవరి 12 న ఉదయం 10:30 నిమిషాలకు వివేకానంద యువకేంద్ర ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం వద్ద ఘంగా నిర్వహిస్తున్నము. కావున ఇదే మా ఆహ్వానంగా భావించి యువ కేంద్ర సభ్యులు,సంస్థాన్ యువకులు,యువజన సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాం.

# కేటీఆర్‌పై అక్రమ కేసు కక్ష సాధింపు చర్య



**తెలంగాణ ఉద్యమ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డమీది పరిశురాములు అలియాస్ కేసీఆర్**

**గుండాల జనవరి 11 ( వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ ఇమేజ్ కోసమే ఈ కార్ రేస్ కక్ష్య సాధింపు చర్యలో భాగంగానే కేటీఆర్ పై అక్రమ ఈ ఫార్ములా కేసు అని సుద్దాల తెలంగాణ ఉద్యమ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డమీది పరిశురాములు గౌడ్ అలియాస్ కేసీఆర్ అన్నారు. ఎన్నికల్లో గట్టెక్కడం కోసమే కాంగ్రెస్ పార్టీ ఇష్ట మొచ్చిన హామీలు ఇచ్చింది మాయ మాటలతో ప్రజలు మోస పోయామని గ్రహిస్తున్నారు.

కేసీఆర్‌ను పోగొట్టుకున్నామని రైతులు లబోదిబో మంటున్నారు. ఎన్నికల సమయంలో రైతు బంధుపై రేవంత్ చవాకులు పేల్చారు 15 వేలు ఇస్తామని రైతులను మోసం చేశారు సంవత్సరం దాటిన రైతుబంధుపై ఊసేలేదు. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందో మంత్రులకే అవగాహన లేదు.

మీ ప్రభుత్వంపై మంత్రులే అసంతృప్తితో ఉన్నారు. ముఖ్య మంత్రి మూడు రోజులకొక మాట మారుస్తూ పబ్బం గడుపు తున్నాడు. కేసీఆర్ ప్రభుత్వంలో జమచేసిన 7500 కోట్లే ఇచ్చారు తప్ప రైతు భరోసా కోసం రూపాయి కుడా ఇవ్వలేదు. బిఆర్ఎస్ అధినేత నాయకత్వంలో ఆరుగ్యారంటీల అమలుపై కేటీఆర్, హరీష్ నేతృత్వంలో బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కడిగిపడేస్తున్నారు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజిని పెంచిన ఘనత కేటీఆర్‌ది యావత్ మహానగరమే ఈ ఫార్ములా వల్ల జరిగే లాభాల గురించి మాట్లాడుకుంది. కేటీఆర్‌పై ఇట్లాంటి కేసులు ఎన్ని పెట్టినా నిలవవు 10 నిమిషాల్లో అయిపోయే విచారణను 10 గంటలు చేసింది ప్రభుత్వం.ఇదంతా డైవర్షన్ పాలిటిక్స్ కోసమే అని ప్రజలకు స్పష్టంగా తెలుస్తుందని అన్నారు.





# దాడికి నిరసనగా బిఆర్ఎస్ ధర్నా రాస్తారోకో

**పోలీసులకు తెలిసే కాంగ్రెస్ గుండాల దాడి చేశారు - మాజీ ఎమ్మెల్యే పైల్ల, టిఆర్ఎస్ నాయకుల ఆరోపణ**

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు చేసిన దాడికి నిరసనగా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ తరలివెల్లి ఫిర్యాదు చేశారు. అనంతరం ప్రిన్స్ చౌరస్తా వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఫ్లెక్సీ చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈ ఘటన జరగకుండా పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నం చేయగా టిఆర్ఎస్ కార్యకర్తలకు పోలీసుల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు లాటి ఛార్జ్ జరపడంతో ఆందోళనకారులు



చెల్లాచెదురయ్యారు.

ధర్నాతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం పైల శేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ దాడిని తీవ్రంగా ఖండించారు పోలీసులకు దాడి చేస్తారని తెలిసిన అడ్డుకోకుండా ప్రేక్షకపాత్ర వహించడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలమైందని. పరిపాలన చేసే సత్తా లేక ప్రశ్నించే ప్రతిపక్షాలను అనగదొక్కడానికి దాడులకు అధికార పార్టీ పాల్పడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పద్ధతులను మార్చుకోకపోతే తగిన గుణపాఠం చెప్తారని పైళ్ల శేఖర్ రెడ్డి హెచ్చరించారు. తమ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఏనాడు ప్రతిపక్షాలపై దాడికి పాల్పడలేదని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో శాంతి భద్రతలు క్షీణించాయని మరోసారి గూండాలు రౌడీలు రాజ్యమేలుతున్నారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దౌర్జన్య కారులందరినీ అణిచివేసి భువనగిరి ప్రశాంతంగా ఉండడానికి అన్ని రకాలు చర్యలు తీసుకున్నమన్నారు.

కానీ ప్రస్తుత ఎమ్మెల్యే అసమర్ధ కారణంగా శాంతి భద్రతలు క్షీనిస్తున్నాయని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టి కాంతి భద్రతలు కాపాడాలని ఆయన కోరారు. తమ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారందరినీ అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు



కొలుపుల అమరేందర్ డాక్టర్ జడల అమరేందర్ ఆంజనేయులు పాండు మాజీ కౌన్సిలర్లు మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల పార్టీ నాయకులు జిల్లా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**పార్టీ కార్యాలయానికి తరలివచ్చిన మాజీ ఎమ్మెల్యేలు**

టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి జరిపి ఫర్నిచర్ ను ధ్వంసం చేశారని తెలిసిన వెంటనే నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రాష్ట్ర నాయకులు మల్లేష్ యాదవ్ భువనగిరికి విచ్చేసి కార్యాలయాన్ని పరిశీలించి దాడిని తీవ్రంగా ప్రజాస్వామ్యంలో దాడులు సరైన కాదని పరిపాలన చేతకాక ప్రతిపక్షాలను మంచి చేయడానికి కాంగ్రెస్ సర్కార్ దాడులకు పాల్పడుతుందని వారు ఆరోపించారు.






# ముందస్తు సంక్రాంతి సంబరాలు

**భూదాన్ పోచంపల్లి ,జనవరి 11, ( వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ముందస్తుగా భోగి సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో రంగురంగులతో రంగవల్లులు అందంగా



తీర్చిదిద్దారు. చిన్నారులు ఆనందోత్సవాలతో గాలిపటాలు ఎగరవేయగా భోగి మంటలు వేసి ఆనందోత్సవాలతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి, ఉపాధ్యాయులు కళావతి, ఉమా, అర్చిత, కుసుమాంజలి ,వెన్నెల, సంధ్యారాణి,ధనలక్ష్మి , స్పందన,స్వప్న , భానుచంద్రిక కీర్తన, సంతోష, మేఘమాల, అంజలి ,పావని, దీపన అనురాద, రమ్య మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా సంక్రాంతి వేడుకలు

**తుర్కపల్లి, జనవరి 11 వార్త వేదిక సూర్య:**
తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గెలుపొందిన



విజేతలకు బహుమతులను అందజేశారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ కౌసల్య దశరథ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను విద్యార్థులు ,తల్లిదండ్రులు ఆనందోత్సాహలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ ,ప్రిన్సిపల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి ,రాధా, శిరీష, శైలజ ,రాజేశ్వరి, లావణ్య, కల్పన,జికియ,విద్యార్థులు పాల్గొన్నారు

# ఆర్థిక సాయం అందజేత

**రామన్నపేట, జనవరి 11(వార్త వేదిక సూర్య):**



రామన్నపేట మండలం నిధాన్ పల్లి గ్రామానికి చెందిన నారపాక చంద్రమ్మ అనారోగ్యంతో మరణించారు. వారి మృతదేహానికి శనివారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుత్తా నరసింహా రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000 రూపాయల ఆర్థిక సాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదాదేవి రంగనాథ్ స్వామి కళ్యాణ మహొత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**వలిగొండ, జనవరి 11(వార్తా వేదిక సూర్య):**



వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం జరిగే శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కల్యాణ మహొత్సవానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని రామాలయ చైర్మన్ కుంభం విద్యాసాగర్ రెడ్డి శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ మారగోని విష్ణు గౌడ్ పాల్గొన్నారు.






## పద్మశాలి చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలాభిషేకం

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 11 (వార్త వేదిక సూర్య):**
పద్మశాలి చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.నాయకులు మాట్లడుతు గౌరవ ప్రవేశపెట్టిన పథకాలు నేతన్నకు చేయూత ద్వారా త్రిఫ్ట పండు పథకం 24 నెలలు చేనేత బంధు పథకం ద్వారా 59 సంవత్సరాలు లోపు ఉన్నవారు మరణించినచో ఎల్ఐసి ద్వారా ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా 59 సంవత్సరాలు దాటిన తరువాత వయస్సుతో నిమిత్తం లేకుండా 5 ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా మరియు నేతన్నకు భరోసా పథకం కింద జియో ట్యాగ్ సభ్యుడికి ప్రతి సంవత్సరం 18 వేల రూపాయలు అనుబంధ సభ్యుడికి 6000 రూపాయలు ఇవ్వడానికి జీవో విడుదల చేయడం జరిగింది.

కావున ఈ పథకాల అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేనేత మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ.ఈ కార్యక్రంలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## చేనేతలకు అభయాస్త పథకం ప్రారంభించడం హర్షనీయం

**- మాజీ డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ జెల్ల వెంకటేష్**



**రామన్నపేట, జనవరి 11(వార్త వేదిక సూర్య):**
సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని చేనేతలకు అభయ హస్తం పథకం ప్రారంభించడం హర్షనీయమని మాజీ డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ జెల్ల వెంకటేష్ తెలిపారు. 2024-25 సంవత్సరంలో 168 కోట్లు విడుదల చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా చేనేత కార్మికునికి సంవత్సరానికి 18 వేల రూపాయలు, అనుబంధ కార్మికులకి 6000 వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. చేనేతల కష్టాలు తెలుసుకొని ప్రభుత్వం తెలంగాణ నేతన్న పొదుపు పథకం, నేతన్న బీమా, నేతన్న భరోసా పథకాలకు జీవోను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంలకు, జౌళి శాఖ డైరెక్టర్ శైలజ రామయ్యర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ వైస్ ఎంపీపీ వెలిజాల రామచంద్రం తల్లి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల నాయకులు

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 11 (వార్త వేదిక సూర్య):** మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ వెలిజాల రామచంద్రం తల్లి వెలిజాల లక్ష్మమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ .కన్నపేగు బంధం ఎన్ని ప్రపంచంలోనే వెలకట్టలేని



ప్రేమ అమ్మది మరో జన్మంటూ ఉంటే మళ్ళీ పుట్టాలని దేవుని కోరుకుంటున్నాం.. ఎన్ని కష్ట నష్టాలకు ఓర్చి మమ్ములను కానీ పెంచి ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలని ఎన్నో కలలు కన్నావు నీ కలల ఆశయాల స్వప్నం కోసం ప్రయత్నిస్తాం...

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మంధుగుల బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, ముద్దంగుల నరసింహ, ఉప్పల లింగస్వామి, జైపాల్ రెడ్డి, ప్రముఖ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఏఎస్‌పికి శుభాకాంక్షలు

**- రామావత్ రమేష్ నాయక్**

**దేవరకొండ జనవరి 11 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నూతన ఎఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి మౌనిక ఐపిఎస్ గారిని బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రమావత్ రమేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ ఎనకబడిన గిరిజన ప్రాంతానికి ఒక ఐపీఎస్ ఆఫీసర్ ఏఎస్పీగా రావడం



ఎంతో సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ది శెట్టి సత్యం, బోడ యాదయ్య, తరి గోవర్ధన్, మూడవత్ జగ్రు నాయక్, గంటేల ఆంజనేయులు, అటికేశ్వరం దయాకర్, రవి నాయక్, శ్రీను నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 11 (వార్త వేదిక సూర్య):**
చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేనేత అభయ హస్తం లో నేతన్న పొదుపు పథకం, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాలకు (168 కోట్లు )నిధులు విడుదల చేసి అమలు చేస్తున్నందుకు గాను భూదాన్ పోచంపల్లి లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి చేనేత నాయకులు కార్మికులు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ నేతన్న పథకంలో మూడు సంవత్సరాలు ఉన్న కాలవ్యవధిని రెండు సంవత్సరాలకు కుదించారని, నేతన్న భద్రత పథకంలో వయసుతో నిమిత్తం లేకుండా ఐదు లక్షల వరకు భీమా చెల్లింపు, నేతన్న భరోసా పథకంలో చేనేత కార్మికునికి సంవత్సరానికి 18 వేల రూపాయలు, అనుబంధ కార్మికునికి 6000 ఖాతాలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత నాయకుడు తడక రమేష్, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్ , పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు , కౌన్సిలర్ భోగభానుమతి, చేనేత నాయకులు అంకం మురళి, చింత కింది రమేష్, కర్నాటి పురుషోత్తం, కర్నాటి బాలరాజు,బొమ్మ హరిశంకర్, మంగళపల్లి రమేష్ , రుద్ర సూర్యప్రకాష్, రుద్ర ఆంజనేయులు, బిట్ల గణేష్, మెరుగు శశికళ, భారత భూషణ్, చేనేత నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలాన్నింటిని పారదర్శకంగా సమర్థవంతంగా అమలు చేయాలి : కలెక్టర్ ఎం హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 11 (వార్త వేదిక సూర్య):**
రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను, రేషన్ కార్డు వంటి పథకాలు పారదర్శకంగా సమర్థవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారు చేసి ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డు వంటి సంక్షేమ పథకాల పై రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి అమలుపై సంబధిత అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డు వంటి ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరా లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధి దారులకు ఆర్థిక సహాయం అందించడానికి అవసరమైన జాబి తాను సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల కేటాయించే ప్రక్రియను కూడా





వేగవంతం చేయాలన్నారు. ఎంతోకాలం నుండి ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 15 వ తేదీ నుంచి ధ్రువీకరణ ప్రక్రియ ప్రారంభించి,16వ నుండి 20వ తేదీ వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, పథకాల మీద సాటింపు వేయాలన్నారు.తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ శిక్షణ ఇచ్చి డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలోసర్వే ను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి,భువనగిరి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎంపీడీవోలు, తాసిల్దారులు వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ ,జిల్లా పంచాయతీ అధికారి సునంద ఏడీఏ ,ఆర్.ఐ లు,మండల వ్యవసాయ శాఖ అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నుకం జంగయ్య శివగంగ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 11 (వార్త వేదిక సూర్య):**
మండల కేంద్రానికి చెందిన లోకం జంగయ్య శివగంగా కుమారుడు రామ్ చరణ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకొని మనసు చెల్లించి వారి కుటుంబానికి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. సేవ చేయాలని సంకల్పం ఉంటే కులాలు మతాలు అవసరం లేదు ఏ కులమైనా ఏ మతమైనా మానవునిగా పుట్టినప్పుడు తోటి వారికి సహాయం చేయడం మనసుకుండేటు వంటి మానవత లక్ష్యం దాని ముందు మతాలు కులాలు బేధ అభిప్రాయాలు ఏవి అక్కర రాదు. ఆపదలో ఉన్నవారికి ఆదుకునే



టువంటి మనస్తత్వం కలిగిన మంచి మనసున్న వ్యక్తి బండమీది కిరణ్ చిన్నప్పటినుండి వారికి సహాయం చేయాలని మనసున్న వ్యక్తి తన కోసం తాను పనిచేస్తూ ఎదుటి వాళ్ళ భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నటువంటి సహృదయం కలిగిన వ్యక్తులతో స్నేహం చేస్తే మంచి మార్గంలో నడిచేటువంటి ప్రయత్నం చేస్తారు కానీ చెడు వ్యసనాలకు బానిస అయిన వాళ్లు చెడు ఆలోచనతోనే ఉంటారు. కార్యక్రమంలో బండమీది రాజు నక్క రమేష్ గంజి సునీల్, ఈదుల రాకేష్, పున్న స్వామి, బొమ్మ కంటి మహేష్ కుక్కల కిరణ్ ఈదుల సతీష్ జాల నరసింహా బొమ్మకంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు

**చేనేత బంధు ముఖ్యమంత్రి : చేనేత సహకార సంఘం అధ్యక్షులు గర్దాసు బాలయ్య**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):**
చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన నేతన్న అభయ హస్తం, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాల పట్ల బోనగిరి చేనేతకు సహకార సంఘం కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. 168 కోట్ల నిధులను ఈ సంవత్సరానికి సంక్రాంతి పండుగ కానుక సందర్భంగా నిధులు విడుదల చేసినందుకు యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత కార్మికులు శనివారం నాడు భువనగిరి చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో ముఖ్యమంత్రి చిత్రపటా నికి పాలాభిషేకం చేసి చేనేత బంధు రేవంత్ రెడ్డి అంటూ నినా దాలు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం సంఘ అధ్యక్షులు గర్దాసు బాలయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమా నికి వివిధ గ్రామాల నుండి చేనేత కార్మికులు తరలివచ్చారు.

ఈ పథకాలు నేతన్నలకలలో ఆనందం కనబడుతుంది అని సంఘం అధ్యక్షులు బాలయ్య అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భరోసా చేనేత కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందని ఆశాభవాన్ని వ్యక్తం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి ఎలగందుల కరుణాకర్, డైరెక్టర్లు అందే కృష్ణ, ఏలే నరసింహ, కస్తూరి శ్రీనివాస్, శ్రీరామదాసు బాలయ్య, కూరపాటి భద్రమ్మ, సంఘ కార్యకర్త బుర్రింకల రమేష్, సంఘ సభ్యులు ఎలగందుల సత్యనారాయణ, రచ్చ నాగయ్య, గర్దాసు కిష్టయ్య,



తీరం దాసు దానయ్య, గర్దాస్ నరసింహా, గర్దాసు లలిత తదితరులు పాల్గొన్నారు

# తుక్కుగూడలో శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**మహేశ్వరం వార్త వేదిక సూర్య:**
మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో శ్రీ చైతన్య పాఠశాలలకు సంక్రాంతి వేడుక సంబరాలు ఘనంగా జరిగాయి ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థుల యొక్క పేరెంట్స్ కి రంగోలి పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ ముగ్గుల పోటీలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ హేమలత రాజు గౌడ్ . కౌన్సిలర్స్ భవాని సుధాకర్, హాజరైనారు మున్సిపల్ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్, మాట్లాడుత స్త్రీలు అన్ని రంగాలలో ముందుండాలని స్త్రీలు తలుచుకుంటే దేశ భవిష్యత్తును రాబోయే తరాలను, తీర్చిదిద్ద గలరని తెలిపారు కౌన్సిలర్ భవాని సుధాకర్,మాట్లాడుతూ విద్యార్థులు అందరూ శ్రద్ధతో చదువుకొని ఉద్యలోకి రావాలని వాక్యాన్ని ఇచ్చారు.

విద్యార్థులు చేసిన నిత్య ప్రదర్శన ఉత్తేజపరిచాయి ప్రిన్సిపల్ ప్రకాష్ నాథ్ మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతూ వారు వేసిన రంగుల ముగ్గులు ఇంద్రధనస్సు భూవికి దిగింది అన్నట్లు ఉందని తెలియజేశారు ముగ్గుల పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి గడ్డమీద అనసూయ. రెండవ బహుమతి బరిగెల స్రవంతి . మూడవ బహుమతి జాజ స్వాతి. నాలుగవ బహుమతి బొల్లం లత. గెలుపొందిన విజేతలకు మున్సిపల్ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ . భవాని ని సుధాకర్,వారి చేతుల మీదుగా




బహుమతులు అందజేశారు అలాగే బహుమతులు గెలుపొందిన వారు మంచి మంచి స్థానాల్లో విజేతలు గెలుపొందాలని చైర్మన్ తెలిపారు ఈ కార్యక్రమంలో . పాఠశాల చైర్మన్ మల్లేపల్లి శ్రీధర్ . డైరెక్టర్ శ్రీవిద్య. ఏజీఎం ఆలీ . డిన్ వెంకటయ్య . ఏవో నరసింహ . ఇన్చార్జి కల్పన భార్గవి. కోఆర్డినేటర్స్. రమేష్ .తులసి. రమ్య. ఉపాధ్యాయులు. ఆశ. అరుణ .సుగుణ .అంబిక. సౌజన్య. ప్రశాంతి. స్వాతి. స్కూల్ యాజమాన్యంతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు . తదితరులు పాల్గొన్నారు.




# సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్‌లను నియమించాలి

## సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

### నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిద్ధం వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నిక



**నల్లగొండ టౌన్, (వార్తా వేదిక సూర్య):** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిద్ధం వెంకన్న ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలనిదుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సిద్ధం వెంకన్న మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాష్ట్ర రాసునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ అడిషనల్ ఎస్పీని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**దేవరకొండ, జనవరి 11 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ డివిజన్ డి.ఎస్.పి స్థాయి నుంచి ఏఎస్పి స్థాయి దేవరకొండ డివిజన్ పోలీస్ స్టేషన్ కు పెంచిన సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్పి పీ మౌనిక మేడం ని కలిసిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు జిల్లా కార్యదర్శి ఆరెకంటి యేసయ్య దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి పోత్తేం సహదేవుడు దేవరకొండ కన్వీనర్ ఎర్ర యాదగిరి దేవరకొండ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎలిమినేటి సీతయ్య మాతంగి శ్రీను పొట్ట ప్రభు ఆడెపు సతీష్ ఏఎస్పీ గారికి పూల మొక్కను బహుకరించి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో కొండ మల్లేపల్లి అధ్యక్షులు అన్నే పాక సంజీవ గుడిపల్లి మండల అధ్యక్షుడు వంశీ యువసేన నాయకులు ముత్యాలు అందుగుల ముత్యాలు దున్న ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## దొంతం బుచ్చమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జనవరి 11 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం లోని చింత పల్లి మండల పరిధిలోని ఇంజామూరు గ్రామానికి చెందిన మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి తల్లి బుచ్చమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా



శనివారం నాడు దశదినకర్మ సందర్భంగా దొంతం బుచ్చమ్మ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై

## కాంగ్రెస్ నేతల దాడిని ఖండిస్తున్నాం

**భారత రాష్ట్ర సమితి గిరిజన విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కేతావత్ రవి నాయక్**



**దేవరకొండ జనవరి 11 న్యూస్(వార్త వేదిక సూర్య):** యద్రాద్రి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి పూర్తిగా కాండిస్తూ దాడి చేసిన వారిని వెంటనే అరస్టు చేయాలనీ డిమాండ్ చేస్తూ గత 10 సంవత్సరంలు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేర్పాటు చేసినప్పుడు విలాంటి దిక్కుమాలిన పని చేయలేదు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియత్రుత్వ పోకడలు విడి ప్రజల సంక్షేమ పథకాలు మీద దృష్టి పెట్టాలని భారత రాష్ట్ర సమితి గిరిజన విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. కేతావత్ రవీందర్ నాయక్ పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో కే. చందు నాయక్ వి. జహేందర్ కే. నాగు. కే. హరి కే.రామ్ మోతిలాల్ పాల్గొన్నారు.

## చాయ్, బిస్కెట్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**నల్లగొండ టౌన్, జనవరి 11 (వార్తా వేదిక సూర్య):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని భువనగిరి రోడ్డులో తౌర్పునూరి రాజు నూతనంగా ఏర్పాటు చేసిన మన చాయ్, బిస్కెట్ షాపును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసారు.,అనంతరం చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని



ఎమ్ ఆర్ ఓ ఆఫీస్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**నల్లగొండ టౌన్,జనవరి 11 (వార్తా వేదిక సూర్య):** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో శివాజీ నగర్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మల్లం .మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ముగ్గులు క్రీడల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. డి.వై.ఎఫ్.ఐ గా అందరికీ విద్య ఉపాధి కల్పించాలని పోరాటాలు నిర్వహిస్తూనే పండుగ సందర్భంగా మహిళల సృజనాత్మకతను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు యువతకు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగిన సభలో యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. యువత స్వయం ఉపాధి పొందే విధంగా 10 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామన్నారు అదేవిధంగా నిరుద్యోగ భృతి 4000 రూపాయలు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా హామీలను అమలు చేయడం లేదన్నారు. హామీల అమలు కోసం డివైఎఫ్ఐ యువతను అంతా ఏకం చేసి పోరాటం నిర్వహిస్తామన్నారు అనంతరం



ముగ్గుల పోటీల పాల్గొన్న అందరికీ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలకు మొదటి ,రెండవ ,తృతీయ బహుమతులు, పాండురంగ టెక్స్టైల్స్ , కన్సలేషన్ సి.కే హాస్పిటల్ వారు అందజేశారు ముగ్గుల పోటీలో 100 మంది మహిళలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి డి.వై.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల.నరేష్ మరియు బాతుక. సత్తయ్య



అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వేదశ్రీ శ్రీనివాస్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ మాజీ కౌన్సిలర్ ఎండి .సలీం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి కోట్ల. అశోక్ రెడ్డి , డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు పాలాది. కార్తిక్, పట్టణ ఉపాధ్యక్షులు కార్లపూడి రాము, అవుల.గిరి,రవీందర్,పూర్ణలకిషన్, కుమార్, నాయకులు గణేష్,మహేష్, షరీఫ్ మధుసూదన్ రెడ్డి,పల్లెబోయిన చంద్రకల,అంకిత, కావ్య, సరయు, స్వప్న,సరిత,రాధిక, నిహారిక, గీత, తదితరులు పాల్గొన్నారు.

# మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయండి

**- ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు**

**నల్లగొండ టౌన్, జనవరి 11 (వార్తా వేదిక సూర్య):** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై నిర్వహించే మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు పిలుపునిచ్చారు, శనివారం హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ లో గల ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభకు నల్లగొండ నుంచి మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు ఆధ్వర్యంలో సభకు బయలుదేరారు,, ఈ సందర్భంగా సైదులు జెండా ఊపి ప్రారంభించారు, , అనంతరం ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో ఎస్సీ



రిజర్వేషన్లు వర్గీకరించి అందరికి సమన్యాయం చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలు పైన ఉందన్నారు, ఎమ్మార్పీఎస్ చేస్తున్న సామాజిక న్యాయ సాధన పోరాటానికి దేశంలోని దేశం లో ఉన్న మేధావి వర్గం తమ సంపూర్ణ మద్దతును ప్రకటించిందని అందులో భాగంగానే ఎం ఈ ఎఫ్ సంఘీభావం తెలియజేస్తుంది అన్నారు, అన్ని సామాజిక సమూహాల కలయికతో జరుగుతున్న ఈ మేధావుల సభను విజయవంతం చేయాలన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు మల్లెపాక వెంకన్న, మామిడి లింగస్వామి, వేణు, నరేష్ గట్టు మల్లన్న, బొజ్జ కిరణ్, గోపాల్, దైదవీరు, గ్యార శ్రీను ,చింత ఎల్లయ్య, జీడిమెట్ల రమేష్, మైన ఊశయ్య, బత్తుల అంజయ్య పి నాగేశ్వరరావు, పెరిక శేఖర్, లక్కపాక నగేష్, బకరం శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకువరం సీఎంఆర్ఎఫ్ : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ టౌన్, జనవరి 11 (వార్తా వేదిక సూర్య):** నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద శనివారం నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు సంబంధించిన 195 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) కింద మంజూర్కైన 68 లక్షల 26 వేలు చెక్కులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొత్తం నియోజక వర్గంలో ఈ దఫా... 195 చెక్కులు మంజూరు అయ్యాయని, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత అన్ని విదాలుగా అభివృద్ధి చేసే కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని, పేదలకు ఇందిరమ్మ ఇండ్ల రావాలనీ అహర్నిశలు ఈ ప్రభుత్వం శ్రమిస్తుంది. బి ఆర్ ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలు అయ్యింది.దాన్ని చక్కదిద్దుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, 200 యునిట్ కరెంట్ లాంటి పథకాలు ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రారంభించినం. మన నియెజకవర్గంలో 30 వేల పైచిలుకు రైతులకు రుణమాఫీ అయ్యింది. బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు కు 33 కోట్ల,అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ కు 100 కోట్లు,, పిలాయి పల్లికి 93 కోట్లు,, ధర్మారెడ్డి కాల్వకు 129ంకోట్లు నిధులు తెచ్చాము అన్నారు. ఓట్ల నాడే రాజకీయం. ప్రాణం ముఖ్యం కాబట్టి రాజకీయాలకు అతీతంగా సి ఎం ఆర్ ఎఫ్,, ఎల్ ఓ సి ప్రజలకు అందిద్దాం అన్నారు. నా శక్తి మేరకు ఈ



నియెజకవర్గం అభివృద్ధి యే లక్ష్యంగా పనిచేస్తాను.కెటిఆర్ పైన కేసు పెడితే రాద్దాంతం చేస్తుండు, 55 కోట్ల రూపాయలను గుట్టు చప్పుడు కాకుండా విదేశీ కంపెనీలకు బదిలీ చేశారు ఇది అవినీతి కాదా? నీటిపారుదల విషయంలో ఉమ్మడి నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. మన సమస్యలు పరిష్కరించే మన ప్రజా ప్రభుత్వం ఇది ఎల్ల వెళలా అండగా ఉంటా అన్నారు. ఈ సమావేశంలో



నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నకిరేకల్ పి ఎ సి ఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడి

**దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఫైర్**

**దేవరకొండ,జనవరి 11 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య. అని టిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కానీ కాంగ్రెస్ వచ్చాక దాడుల విష సంస్కృతిని ప్రోత్సహిస్తున్నది.

యదా రాజ తథా ప్రజా అన్నట్లుంది కాంగ్రెస్ పార్టీ తీరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడులు చేస్తే, ఆ పార్టీకి చెందిన నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నరు. ఇదేనా మీ సోకాల్డ్ ఇందిరమ్మ రాజ్యం ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇలాగే దాడులు జరిగి ఉంటే మీకు అడ్డగోలుగా మాట్లాడే పరిస్థితులు ఉండేవా బీఆర్ఎస్ పార్టీపైన గోబెల్స్ ప్రచారం



చేసే అవకాశం ఉండేదా.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో, ఏడాది కాంగ్రెస్ పాలనలో అశాంతి, అలజడి నెలకొన్నది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి దాడులు పునరావృతమవుతే చూస్తూ ఊరుకునేది లేదు. తగిన రీతిలో బుద్ధి చెపుతాం అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

**నల్లగొండ టౌన్, జనవరి 11 (వార్తా వేదిక సూర్య):** చేనేతకు చేయూత, నేతన్నకు భద్రత, చేనేత భరోసా పథకాలు మంజూరు చేసినందుకుగాను నర్సింగ్ బట్ల చేనేత సహకార సంఘ



కార్మికుల ఆధ్వర్యంలో హైదరాబాదు రోడ్డులోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. తమ సమస్యలను గుర్తుంచుకొని మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చేనేత కమిషనర్ శైలజ రామయ్యర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ పట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జెల్లా నరసింహా , కమిటీ సభ్యులు వల్ల కీర్తి కుమార్, చెరుపల్లి భాగ్యమ్మ, బొల్లా మారమ్మ, గణేష్, రాము ,రాపోలు రమేష్, ఏలే శ్రీను, రాపోలు రామనారాయణ, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## విద్యార్థులకు పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాలి

### మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజయభాయి

నల్లగొండ టౌన్, జనవరి 11 (వార్తా వేదిక సూర్య): సంక్రాంతి సందర్భంగా విపస్య పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన ముగ్గులు, పతంగుల పోటీ కార్యక్రమం లో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజయభాయి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేలా నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి, పతంగులుఎగరవేసి అందరినీ ఆకట్టుకున్నారనీ అన్నారు. ఈ పోటీలలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పాల్గొనడం విశేషమని అన్నారు. సంక్రాంతి సంబరాలను పాఠశాలలో ముగ్గులు , పతంగులు ఎగరవేయడం, భోగి మంటలు వేయడం వంటి కార్యక్రమాలు చేయడం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు . ఈ సందర్భంగా ముగ్గులు,పతంగుల పోటీలలో గెలుపొందిన విజేతలకు విశిష్ట అతిథిగా పాల్గొన్న గెజిటెడ్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ దేవపాల,ప్రిన్సిపల్ గోపాల శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - సంఘం జిల్లాఅధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్, జనవరి 11 (వార్తా వేదిక సూర్య): నల్లగొండలో శనివారం పెన్షనర్స్ భవన్లో నిర్వహించిన మండల శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న



నాలుగు డీఆర్‌లు, నగదు రహిత వైద్యం, పిఆర్సి అమలు, ఇతర అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం 45 మంది పెన్షనర్ల జన్మదినం సందర్భంగా వారితో కేక్ కట్ చేయించారు. అనంతరం వారిని సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదవాసుదేవ్, జెల్లా శ్రీశైలం, మోహన్‌రావు, రంగయ్య, జి సుధాకర్, శేషారెడ్డి ,జెల్లా పుల్లయ్య, కేశవాచారి, ఆంజనేయులు, రామలింగం, ముత్యాల కష్ణయ్య, ఎం కేశవాచారి, పి. రమేష్, రవిప్రసాద్ రావు, , బాలరాజు, బిక్షం , ఆజాంఅలి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు

చౌటుప్పల్ జనవరి 11 (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో చౌటుప్పల్ చేనేత మరియు అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం చేనేతకు అభయాసం పథకం ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కర్నాటి జనార్ధన్ ఉపాధ్యక్షులు సుంకి రవి మాట్లాడుతూ



ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉంటూ అభయస్థం పథకం ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్యం అనిల్, భోగ కాశీరాం, భోగ వెంకటేశం, ఢీకొన్న వెంకటేశం వనం వైకుంఠం పెనం పురుషోత్తం రామదాసు కడవె వెంకటేష్ మరియు చేనేత కార్మికులు మహిళా కార్మికురాళ్ళు పాల్గొన్నారు.



స్వాములవారి లింగోటంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చేనేత కార్మికులు

దేవరకొండ, జనవరి 11 (వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణం 3వ వార్డు కీ చెందిన మహమ్మద్ జానీ కూతురు వివాహానికి అడగగానే మంచి మనసుతో నేను ఉన్నానని బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ చిన్ననాటి మిత్రులలో ఒక్కరైనా మాహమ్మద్ జానీ కూతురి వివాహానికి తమ వంతు సహాయంగా ఒక తులం బంగారానికి సరిపడ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.









# చందన స్కూల్లో ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు

### ముగ్గుల పోటీలు గాలిపటాల పోటీలు నిర్వహించిన స్కూలు నిర్వాహకులు

చౌటుప్పల్ జనవరి 11 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని చందన స్కూల్లో శనివారం సంక్రాంతి సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు గాలిపటాలు పోటీలు విద్యార్థులకు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు సంక్రాంతి వివిధ వేషధారణలో వేశారు. భోగిని పండుగను ఏ విధంగా జరుపుకుంటారు విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం వివరించి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు భోగిమంటలు వేసి దానకున్న ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో





ఉపాధ్యాయులకే సప్న పద్మ గీత రేణుక జి సప్న అర్చన జగదీశ్వరి కవిత రమ శ్రీలత లావణ్య దీప తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలకు బీమా ధీమా

### ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

### పార్టీలో సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, జనవరి 11 (వార్త వేదిక సూర్య):బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు.నేరడుగొమ్ము మండలం పెర్వాల గ్రామానికి చెందిన గాదం నారయ్య బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. గాదం నారయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గాదం నారయ్య బీఆర్ఎస్ లో సభ్యత్వాన్ని పొందిన నారయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది. శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ భార్య నాగమ్మకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన అన్నారు.ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో



రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికీ రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ PACS ఛైర్మెన్ ముక్కమల్ల బాలయ్య, ఆరే కంటి రాములు, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, SK.బషీర్, రమావత్ తులిసిరమ్, వడ్త్య బాలు,పేర్వల వెంకటయ్య, హరిదాసు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెరుగుతున్న ధరలను నియంత్రించి ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి

### ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలి

### పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్

నల్లగొండ టౌన్, జనవరి 11 (వార్తా వేదిక సూర్య): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయని పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు కొనలేని తినలేని స్థితిలోకి నెట్టబడుతున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈరోజు మల్లేపల్లి మండల కేంద్రంలో సంత కాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ.. పెట్టుబడుదారులకు అనుకూలమైన విధానాలు తీసుకురావడం వలన ఈరోజు పేదలపై అధిక భారాలు మోపుతున్నారని అన్నారు. ధరలను నియంత్రించడంలో ఘోరంగా విఫలం చెందారని తెలియజేశారు. దేశంలో సంపన్నుల సంఖ్య పెరిగిపోతుందని పేదరికంలోకి నెట్టబడుతున్న పేదల సంఖ్య మరింత పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో పేదల సంక్షేమం గురించి కేటాయింపులు చేయడం లేదని ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసి



పెట్టుబడిదారులకు దోపిడీదారులకు బార్ల తలుపులు తెరిచిందని అన్నారు. పెరుగుతున్న ధరలను నియంత్రించి ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా వ్యాప్తంగా సంతకాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వ జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యురాలు పద్మ మనీషా మంజుల ఏకలవ్య ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# దోనీయల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

దేవరకొండ, జనవరి 11 (వార్త వేదిక సూర్య): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7 వ తారీఖున హైదరాబాదులో జరగబోయే "వేల గొంతులు – లక్ష డబ్బులు " పిలుపులో భాగంగా దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలంలో వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు వేస్తూ శనివారం రోజు కొండమల్లేపల్లి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఏదుల ఎల్లయ్య ఆధ్వర్యంలో ధోనియాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ వేయడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులు గా అందుగుల శ్రీను మాదిగ, ఉపాధ్యక్షులుఎలిమినేటి నరేష్ మాదిగ, కార్యదర్శి ఎలిమినేటి కాశయ్య మాదిగ, సహాయ కార్యదర్శి బుడిగపాక అశోక్ మాదిగ, కోశాధికారి మద్దిమడుగు ఎల్లయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు ఐతపాక సురేష్ మాదిగ, ఎలిమినేటి యాదయ్య మాదిగ, రాములు మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్ మాదిగ, మండల కార్యదర్శి పంది అనిల్ మాదిగ, మండల సహాయ కార్యదర్శి కూర సాలయ్య మాదిగ మరియు



కార్యవర్గ సభ్యులుగా చిన్న యాదయ్య మాదిగ, సైదయ్య చంద్రయ్య రాములు లింగయ్య చిన్న లక్ష్మయ్య బక్కలయ్య లక్ష్మయ్య జంగయ్య అంజయ్య అబ్రహం ఆలయ హరీష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డా.చేపూరి చేన్నయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మాల మహానాడు నాయకులు

దేవరకొండ, జనవరి 11 (వార్తా వేదిక సూర్య): మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేపూరి చేన్నయ్య దశ దిన కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాల్గోని, శనివారం నాడు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బహుజన మేధావి యేకుల రాజారావు , తెలంగాణ హైకోర్ట్ ఏ జి పి పంబాల వేణుగోపాల్ సమ్రాట్ లు మాట్లాడుతూ డాక్టర్ చేపూరి చేన్నయ్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని ఆయన కోనియాడారు .మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం తోలి అధ్యక్షులు చేపూరి చేన్నయ్య జాతి అభివృద్ధి కోసం కృషి చేశారని వారు అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేశారని, దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేశారని వారు అన్నారు. చేపూరి చేన్నయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు యేకుల సురేష్, నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, అడ్వకేట్ నూనె సురేష్, మాల మహానాడు నియోజకవర్గం నాయకులు బత్తుల దివాకర్, అనమల్ల సురేష్, పర్వతాలు, దోడ్డి ముత్యం, రెడ్డి మల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సినీ వార్తలు



వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ఈ సంక్రాంతికి 'డాకు మహారాజ్' చిత్రంతో అలరించనున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. బాబీ డియోల్, ఊర్వశి రౌతేలా, చాందిని చౌదరి కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న 'డాకు మహారాజ్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన దర్శకుడు బాబీ కొల్లి, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

## 'డాకు మహారాజ్'లో కొత్త బాలకృష్ణని చూస్తారు : బాబీ కొల్లి

**'డాకు మహారాజ్' ఎలా ఉండబోతుంది?**

బాలకృష్ణ ఇమేజ్‌ని, ప్రేక్షకుల్లో ఆయన సినిమాపై ఉండే అంచనాలను దృష్టిలో ఉంచుకొని 'డాకు మహారాజ్' సినిమా చేయడం జరిగింది. అయితే బాలకృష్ణ గత చిత్రాలకు భిన్నంగా కొత్తగా చూపించడానికి ప్రయత్నించాము. బాలయ్య సెటిల్డ్ గా డైలాగ్ లు చెప్తే చాలా బాగుంటుంది. 'నరసింహానాయుడు', 'సమరసింహారెడ్డి' తర్వాత 'సింహా' ఎలా అయితే గుర్తుండే సినిమా అయిందో.. డాకు మహారాజ్ కూడా అలాంటి పేరు తెచ్చుకుంటుందనే నమ్మకం ఉంది. చాలా నిజాయితీగా కథను చెప్పాము.

**బాలకృష్ణ గురించి?**

బాలకృష్ణ నుంచి ఎవరైనా క్రమశిక్షణ నేర్చుకోవచ్చు. దర్శకుడికి ఎంతో గౌరవం ఇస్తారు. సెట్స్ లో అందరితో సరదాగా ఉంటారు. మనం ఎంత నిజాయితీగా ఉంటే బాలకృష్ణ గౌరవిస్తారు. అభిమానులు తనను చూడటానికి వస్తారు కదా అని, డూప్ లేకుండా నటించడానికి ఇష్టపడతారు. మొండి గుర్రాన్ని సైతం కంట్రోల్ చేస్తూ, స్వయంగా స్వారీ చేసి మమ్మల్ని ఆశ్చర్యపరిచారు.

**ట్రైలర్‌లో విజువల్స్‌కి మంచి పేరు వచ్చింది కదా. ఎలాంటి కేర్ తీసుకున్నారు?**

నిర్మాత నాగవంశీ బాలకృష్ణని ఎంతో అభిమానిస్తారు. ఆ అభిమానం తోనే తమ బ్యానర్‌లో వచ్చే సినిమా వైవిధ్యంగా ఉండాలి అనుకున్నారు. అలాగే ఒక దర్శకుడిగా నాకెంతో ఫ్రీడమ్ ఇచ్చారు. ఇద్దరం కలిసి ఈ సినిమాలో విజువల్స్ గురించి ప్రత్యేకంగా మాట్లాడేలా చేయాలి అనుకున్నాము. డీఓపీ విజయ్ కన్నన్ తో నాకు ముందే పరిచయముంది. అప్పుడు ఆయన జైలర్ సినిమాకి పని చేస్తున్నారు. నాగవంశీ కూడా విజయ్ పేరు చెబితే వెంటనే ఓకే అని, ఆయనతో మాట్లాడారు. అలా విజయ్ ఈ సినిమాలో భాగమయ్యారు. ఆయన ఎంతో అంకిత భావంతో పని చేస్తారు. కథను ఓన్ చేసుకుంటారు. అందుకే విజువల్స్ అంత అద్భుతంగా వచ్చాయి.

**సినిమా ఉపయోగించిన ఆయుధాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్టున్నారు?**

హీరోకి ఆయుధం అనేది కీలకం. ముఖ్యంగా బాలకృష్ణ సినిమాల్లో గొడ్డలి వంటి పవర్ ఫుల్ ఆయుధం బాగా ఫేమస్. ఈ సినిమాలో ఆలాంటి శక్తివంతమైన ఆయుధం ఉండాలి, కానీ అది కొత్తగా ఉండాలి అనుకున్నాము. అందుకు తగ్గట్టుగానే ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ అద్భుతమైన ఆయుధాలను డిజైన్ చేశారు.

**మీ గత చిత్రాలతో పోలిస్తే 'డాకు మహారాజ్'లో కొత్తదనం ఏం ఉండబోతుంది?**

నా గత సినిమాలతో బాబీ కథాకథనాలు బాగా రాస్తాడు అనే పేరు తెచ్చుకోగలిగాను. అయితే హాలీవుడ్ స్థాయిలో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని మాట్లాడుకునేలా చేయలేకపోయాను. ఇప్పుడు 'డాకు మహారాజ్'తో విజువల్స్ పరంగా గొప్ప పేరు వస్తుంది.

**రాజస్థాన్ ఎడారిలో షూటింగ్ సమయంలో అందరూ బాగా కష్టపడ్డారని తెలిసింది?**

దర్శకుడు, నటీనటుల కష్టం కంటే కూడా సిబ్బంది ఎక్కువ కష్టపడ్డారని చెప్పగలను. ఎందుకంటే మేము షూట్ గ్యాప్ లో నీడలో ఉంటాము. కానీ సిబ్బంది విరామమే లేకుండా ఎండలో ఎంతో కష్టపడతారు. అందుకే వారి కష్టం ముందు మా కష్టం చిన్నది అనిపిస్తుంది.

**చిరంజీవి, బాలకృష్ణతో కలిసి పని చేయడం ఎలా ఉంది?**

సినిమా విషయంలో చిరంజీవి, బాలకృష్ణ ఇద్దరూ ఒకేలా ఉంటారు. ఇద్దరిలో ఎంతో క్రమశిక్షణ ఉంటుంది. ఇద్దరూ పని రాక్షసులే. నిర్మాతలకు అసలు నష్టం రానివ్వకూడదనే ఉద్దేశంతో పని చేస్తూ ఉంటారు. సినిమా కోసం ఎంతయినా కష్టపడతారు. అవుట్ పుట్ ఇంకా మెరుగ్గా రావడానికి, వారికున్న అపార అనుభవంతో పలు సూచనలు ఇస్తూ ఉంటారు. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ వంటి సీనియర్ హీరోలతో కలిసి పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను.



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్‌లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్‌గా నిలిచి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ట్రైలర్ సినిమాపై అంచనాలని మరింతగా పెంచింది. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరో విక్టరీ వెంకటేష్ విలేకరుల సమావేశంలో 'సంక్రాంతికి వస్తున్నాం' విశేషాల్ని పంచుకున్నారు.

## సర్‌ప్రైజింగ్ క్లైమాక్స్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం'

**- విక్టరీ వెంకటేష్**

**సంక్రాంతికి వస్తున్నాం కోసం ఎంత ఎక్సయిటెడ్‌గా వున్నారు ?**

నా కెరీర్ ఇది మరో సంక్రాంతి. ఒక క్లీన్ ఎంటర్ టైనింగ్ ఫిల్మ్ తో రావడం చాలా ఆనందంగా వుంది. లిటిల్ క్రైమ్ ఎలిమెంట్ న్యూ జానర్ కూడా వుంది. సినిమా జర్నీని చాలా ఎంజాయ్ చేశాను. అంతా పాజిటివ్‌గా వుంది. నా కెరీర్ లో సంక్రాంతికి వచ్చిన మోస్ట్ ఫిలిమ్స్ చాలా బాగా ఆడాయి. ఈ సినిమా కూడా అద్భుతంగా ఆడుతుందనే నమ్మకం వుంది.

**ఈసారి ప్రమోషన్స్ చాలా ఎనర్జిటిక్‌గా చేయడానికి కారణం?**

ఇది నేచురల్ గా జరిగింది. మ్యూజిక్ చాలా నచ్చింది. నాకు డ్యాన్స్ చేయడం ఇష్టం. కొన్ని మ్యూజిక్ ట్యూన్స్ వినగానే క్రేజీగా అనిపించింది. అలాగే డైరెక్టర్ అనిల్, ఇద్దరు హీరోయిన్స్.. లైవ్లీ టీం కుదిరింది. ప్రమోషన్స్ లో ఏదైనా కొత్తగా చేయాలని అనుకున్నాం. ప్రమోషన్స్ ని ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేయడం హ్యాపీగా వుంది.

**మీతో సాంగ్ పాడించాలనే ఆలోచన ఎవరిది?**

నైట్ రెండు గంటలకి ఆ సాంగ్ విన్నప్పుడు తెలియకుండానే డ్యాన్స్ చేశాను. ఏదో క్రేజీ ఎనర్జీ ఆ సాంగ్‌లో వుంది. సరదాగా నేనే పాడతానని అన్నాను. ఆ రోజు గొంతు బాగానే వుంది. ఇంగ్లీష్ వర్డ్స్ వుండటంతో నాకు ఇంకా ఈజీ అయ్యింది(నవ్వుతూ). ఇందులో రమణ గోగుల పాడిన పాట పెద్ద హిట్ అయ్యింది. చాలా గ్యాప్ తర్వాత ఆయన నా సినిమాకి పాడారు. పాటకు అద్భుతమైన రెస్పాన్స్ రావడం ఆనందంగా వుంది.

**'సంక్రాంతికి వస్తున్నాం' కథ విన్నప్పుడు మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన ఎలిమెంట్ ఏమిటి?**

ఎక్స్ కాప్, ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, ఎక్సలెంట్ వైఫ్.. ఈ లైనే చాలా ఫ్రెష్ గా అనిపించింది. మినిమం గ్యారెంటీ అని అక్కడే తెలిసిపోయింది. అనిల్ నాది సూపర్ హిట్ కాంబినేషన్. మేము చాలా ఫ్రెండ్లీగా వుంటాం. పెర్ఫార్మెన్స్ వైజ్ ఇందులో కామెడీ స్టయిల్ కొంచెం డిఫరెంట్ గా వుంటుంది. చాలా షటిల్ గా కొత్తగా ట్రై చేశాం. ఫ్రెష్ సీన్స్ వుంటాయి. సినిమా అద్భుతంగా వచ్చింది. అనిల్ తో మంచి రేపో కుదిరింది. తనతో మూవీస్ కంటిన్యూ చేయాలని వుంది.

## కల్వర వీఎఫ్‌ఎక్స్ అండ్ ఏఐ సర్వీసెస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే హరీష్ రావు

సినిమా ఇండస్ట్రీలోకి వీఎఫ్‌ఎక్స్‌కు అధిక ప్రాధాన్యత ఏర్పడింది. ఫిల్మ్ మేకర్స్ అంతా టెక్నాలజీని ఉపయోగిస్తూ వండర్స్ క్రియేట్ చేస్తున్నారు. తాజాజా హైదరాబాద్‌లో కల్వర వీఎఫ్‌ఎక్స్ అండ్ ఏఐ టెక్నాలజీ తమ నూతన బ్రాంచ్‌ను హైదరాబాద్‌లో లాంచ్ చేశారు డాక్టర్ మల్లీశ్వర్. ఈ వేడుక శుక్రవారం సాయంత్రం ప్రసాద్ ల్యాబ్స్‌లో




గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు, దర్శకులు శ్రీనువైట్ల, కరుణ కుమార్, ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ డైరెక్టర్ వందన, నటులు విక్రాంత్ రెడ్డి, రఘు కుంచె హాజరయ్యారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ 'మన తెలుగు బిడ్డ మల్లీశ్వర్ అమెరికాలో స్థిరపడి ఎంటర్‌పెన్యూర్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు. ఇక్కడి నిరుద్యోగ యువతికి ఉద్యోగాలు ఇప్పించాలని నేను ఆహ్వానించగానే సిద్ధిపేటలో ఐటీ కంపెనీ పెట్టి ఎంతోమంది గ్రామీణ యువతకు ఉద్యోగాలు ఇచ్చిన డాక్టర్ మల్లీశ్వర్ ని అభినందించాలి. మన తెలుగు చిత్ర పరిశ్రమ బాలీవుడ్, హాలీవుడ్‌తో పోటీ పడుతుంది. రాబోయే కాలంలో హాలీవుడ్‌తో మరింత పోటీని ఎదుర్కొవాలంటే.. ఇలాంటి వీఎఫ్‌ఎక్స్, ఏఐ టెక్నాలజీ చాలా అవసరం. సినిమా బడ్జెట్‌ను తగ్గిస్తూ.. విజువల్ ఎఫెక్ట్స్‌ను పెంచుతూ ప్రేక్షకులు అట్రాక్ట్ చేయాలంటే ఈ టెక్నాలజీ అవసరం ఉంది. ప్రస్తుతం ప్రపంచమంతా ఏఐ వెంట పరుగెడుతుంది.

అమెరికా నుంచి ఇండియా వచ్చి ఇది స్థాపించిన మల్లీశ్వర్ గారు ఇంకా ఎదగాలని, చిత్ర పరిశ్రమ ఎదుగుదలకు తనవంతు కృషి చేయాలని కోరుతున్నా. ఆర్ఆర్ఆర్ లాంటి చిత్రానికి ఆస్కార్ వచ్చిందంటే తెలుగు చిత్ర పరిశ్రమకు గర్వ కారణం. ఇలాంటి టెక్నాలజీని తెలుగు పరిశ్రమకు రావడం అభినందనీయం' అని అన్నారు. దర్శకులు శ్రీనువైట్ల మాట్లాడుతూ 'మల్లీశ్వర్ మంచి ఆలోచనతో వీఎఫ్‌ఎక్స్‌తో పాటు ఏఐ బ్రాంచ్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. ఫిల్మ్ ఇండస్ట్రీలో తమ వంతుగా పాలుపంచుకోవ డంతో పాటు అనేక మందికి ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వడం సంతోషంగా ఉంది. సినిమా ఇండస్ట్రీలో ఆయనకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నా' అని అన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ డైరెక్టర్ వందన కల్వర వీఎఫ్‌ఎక్స్ టీమ్‌కు ఆల్ ద బెస్ట్ చెప్పారు. దర్శకులు కరుణ కుమార్ మాట్లాడుతూ 'తెలుగు సినీ ఇండస్ట్రీలో వీఎఫ్‌ఎక్స్‌కు చాలా ప్రాధాన్యత ఉంది. టెక్నికల్‌గా మంచి వారిని గుర్తించడం సమస్యగా మారిన ఈ తరుణంలో మల్లీశ్వర్ ఈ కంపెనీ పెట్టడం హ్యాపీ. సరైన క్వాలిటీతో అనుకున్న టైమ్‌కి అవుట్‌ఫుట్ ఇవ్వగలగితే వారికి కాంపిటీషన్ ఉండదు.

ఆల్ ద బెస్ట్' అని చెప్పారు. రఘు కుంచె మాట్లాడుతూ 'కల్వర వీఎఫ్‌ఎక్స్ సంస్థ ద్వారా మల్లీశ్వర్ తెలుగు చిత్ర పరిశ్రమకు ఎనలేని సేవ చేయాలని కోరుకుంటున్నా' అని అన్నారు.



## 'హిసాబ్ బరాబర్' ట్రైలర్

వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకులను మెప్పిస్తోన్న ప్రముఖ ఓటీటీ జీ5 నుంచి మరో ఆసక్తికరమైన సినిమా రానుంది. అదే 'హిసాబ్ బరాబర్'. విలక్షణ నటుడు ఆర్.మాధవన్ ఇందులో ప్రధాన పాత్రలో నటించగా నీల్ నితిన్, కీర్తి కుల్హారి ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు. జీ5లో జనవరి 24 నుంచి తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ప్రీమియర్‌కు సిద్ధమైందీ చిత్రం. ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. ఓ బ్యాంక్ చేసే చిన్న పొరపాటు ఓ వ్యక్తి జీవితాన్ని తలక్రిందులు చేస్తే ..అతనెలా స్పందించాడు. న్యాయం కోసం అతను ఎలాంటి పోరాటం చేశాడనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. ఆర్థికపరమైన మోసం, అవినీతి, న్యాయం కోసం చేసే పోరాటం ఇవన్నీకథలో భాగంగా మిళితమై ఎంతో ఆసక్తిని కలిగిస్తున్నాయి. విలక్షణ నటుడు ఆర్.మాధవన్, నీల్ నితిన్,కీర్తి కుల్హారి తదితరులు వారి నటనతో పాత్రలకు ప్రాణం పోశారు. ప్రేక్షకులు మెచ్చేలా చక్కటి డ్రామా, కామెడీ, సామాజిక అంశాలతో.. అశ్విన్ ధీర్ దర్శకత్వంలో జియో స్టూడియోస్, ఎస్?పి సినీకార్ప్ ఈ చిత్రాన్ని నిర్మించాయి. రైల్వే డిపార్ట్‌మెంట్‌లో చిరు ఉద్యోగి అయిన రాధే మోహన్ శర్మ పాత్రలో మాధవన్ మనకు ఇందులో కనిపిస్తారు.



## డాకు మహారాజ్‌తో మరో విజయం

**- బాలకృష్ణ**

'అఖండ', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' వంటి వరుస ఘన విజయాల తరువాత గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మరో వైవిధ్యభరితమైన చిత్రం 'డాకు మహారాజ్'తో అలరించబోతున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో 'డాకు మహారాజ్'ను నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. బాబీ డియోల్, ఊర్వశి రౌతేలా, చాందిని చౌదరి కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న 'డాకు మహారాజ్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది.

ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, "తిరుమల తొక్కిసలాట ఘటన నన్ను ఎంతో కలిచివేసింది. ఆ ఘటనలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను. బాధాకర ఘటన చోటు చేసుకోవడంతో అనంతపురంలో తలపెట్టిన వేడుకను రద్దు చేయడం జరిగింది. నా అభిమానులు క్రమశిక్షణ కలిగిన సైనికులు. అందుకే వారు మా నిర్ణయాన్ని స్వాగతించారు. ఇన్ని లక్షల, కోట్ల మంది అభిమానులను పొందడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ముందుగా నాకు జన్మనిచ్చి, నన్ను ఆయన ప్రతిరూపంగా మీ హృదయాల్లో నిలిపిన దైవాంశ సంభూతులు, నా తండ్రి, నా గురువు, నా దైవం నందమూరి తారక రామారావుకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నాన్న వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని, ఆయన మాదిరిగానే ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించుకుంటూ వస్తున్నాను. 'అఖండ', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' సినిమాల్లో నేను పోషించిన పాత్రలు ప్రేక్షకులను అలరించాయి. అలాగే అప్పట్లో 'ఆదిత్య 369'లో నేను పోషించిన కృష్ణదేవరాయ పాత్ర చిరస్థాయిగా నిలిచిపోయింది. అలాంటి పాత్ర చేస్తే బాగుంటుందనే ఆలోచన నుంచి ఈ 'డాకు మహారాజ్' కథ పుట్టింది. తాజాగా విడుదల చేసిన రిలీజ్ ట్రైలర్ కి అద్భుతమైన స్పందన లభిస్తోంది. బాలకృష్ణ నుంచి అభిమానులు, ప్రేక్షకులు ఏం కోరుకుంటారో అందుకు తగ్గట్టుగా ఈ ట్రైలర్ ఉంది. దర్శకుడు బాబీ ఆలోచనకు తగ్గట్టుగా, కెమెరామెన్ విజయ్ కన్నన్ తన అద్భుత పనితీరుతో సన్నివేశాలకు ప్రాణం పోశారు. తమన్ సంగీతం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మూడు వరుస ఘన విజయాల తర్వాత వస్తున్న 'డాకు మహారాజ్'తో మరో ఘన విజయాన్ని అందుకుంటాననే నమ్మకముంది. ఇక ముందు కూడా ఇలాగే మరిన్ని మంచి సినిమాలతో మీ ముందుకు వస్తున్నాను అందరికీ సంక్రాంతికి శుభాకాంక్షలు." అన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**